# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

తెలంగాణ ఎడిటర్: విప్పల చంద్రశేఖర్ | మంగళవారం 5-11-2024 | పేజీలు: 8 | వెల : అమూల్యం




తెలుగు వారిని అవమానించలేదు

తన వ్యాఖ్యలపై కస్తూరి క్లారిటీ

...సినిమాలో



## కేంద్రం తెలంగాణకు ఏం చేసింది

- మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సమాధానం చెప్పాలి
- దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్
- రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, (ప్రజాభూమి ప్రతినిధి):

తెలంగాణకు గత దశాబ్ద కాలంలో కేంద్రం ఏం చేసిందో చెప్పాలంటూ కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. అమర వీరుల (మిగతా 2వ పేజీలో)

# సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర

• మూసీ కోసం..



## నవంబర్ 8న తన పుట్టిన రోజునే శ్రీకారం!

- సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన ముద్ర
- మూసీ పునరుజీవం ప్రాజెక్టు విషయంలో మంచి స్పందన
- యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామికి ప్రత్యేక పూజలు
- మూసీ పునరుజ్జీవన ప్రజాచైతన్య యాత్ర ప్రారంభం
- బొల్లేపల్లి నుంచి సంగెం, భీమలింగం వంతెన వరకు..
- మంచినీటి లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన
- మూసీ ప్రక్షాళనే తప్పు అన్నట్టుగా బీఆర్ఎస్ రాద్ధాంతం

సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన ముద్ర వేసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మూసీ పునరుజీవం ప్రాజెక్టు విషయంలో ప్రజల నుంచి వస్తున్న మిశ్రమ స్పందనతో.. మూసీ పరివాహక ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలను కలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. ఈ మేరకు పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. నవంబర్ 8న తన పుట్టినరోజు సందర్భంగా క్షేత్రస్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు.

హైదరాబాద్, (ప్రజాభూమి ప్రతినిధి):

తన జన్మదినాన్ని పురస్కరించుకుని సీఎం రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం వైటీడీఏ, జిల్లా అధికా రులతో కలిసి యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్షిం చనున్నారు. అనంతరం.. "మూసీ పునరుజ్జీవన ప్రజాచైతన్య యాత్ర" పేరుతో సీఎం రేవంత్ రెడ్డి తలపెట్టిన పాద యాత్రను వాడపల్లి నుంచి ప్రారంభిం చనున్నారు. ఈ పాద యాత్ర.. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి నుంచి సంగెం, భీమలింగం వంతెన వరకు సాగనుంది. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయనున్నారు. ఈ క్రమంలోనే.. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ (మిగతా 2వ పేజీలో)



> అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేశారని అందుకోసం మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా ప్రాజెక్టు డిజైన్ కూడా చేశారు. ప్రతి పక్షంలోకి వచ్చిన తర్వాత మాత్రం అసలు మూసీ ప్రక్షాళనే తప్పు అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు నానా రాద్ధాంతం చేస్తున్నారు.



ప్రజలు గొంతు తడిపే అద్భుత స్కీం

# అమృత్

ప్రతి ఇంటికీ నీరు.. కేంద్రం లక్ష్యం

- ఇప్పటికే 1 కోటి 34 లక్షలనీటి కనెక్షన్‌లు అందించాం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పథకం అమలవుతోంది
- అమృత్ 1, 2 కింద రాష్ట్రానికి రూ.6,876 కోట్లు ఖర్చు
- అభివృద్ది విషయంలో పార్టీలకు అతీతంగా పనిచేస్తాం
- పగలు, పట్టింపులు పక్కన పెట్టి అభివృద్ది కోసం పనిచేద్దాం
- టెంపుల్ సర్క్యూట్ పరిధిలోకి వేములవాడ, కొండగట్టు ఆలయాలు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి
- కరీంనగర్ లో అమృత్ 2 పథకాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హాజరు

హైదరాబాద్, (ప్రజాభూమి ప్రతినిధి):

ప్రజల గొంతు తడిపే అద్భుతమైన పథకం అమృత్ అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ అన్నారు. అమ్రుత్ 1 కింద దేశవ్యాప్తంగా రూ.50 వేలకోట్లను ఖర్చుచేసి నూతనంగా 1 కోటి 34లక్షలనీటి కనెక్షన్ లు అందించడంతో పాటు ఒక కోటి 2 లక్షల మురుగు నీటి కనెక్షన్‌లు ఇచ్చామని వెల్లడించారు. అమృత్ 2లో భాగంగా రూ.2.99 లక్షల కోట్ల వ్యయం తో దేశంలోని మున్సిపాలిటీలు, నగరాల్లో నీటి కోసం అల్లాడు తున్న ప్రజల దాహార్తిని తీర్చబో తున్నామన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి అమృ త్,1,2 కింద రూ.6876 కోట్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి ఒక్కరికీ 24 గంటలపాటు తాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తామని, ఈ విషయంలో కేంద్రం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కంటే అభివృద్ధి ముఖ్యం. ఎన్ని కలవరకే రాజకీయాలు. (మిగతా 2వ పేజీలో)



## వడ్లు కొనడంలో కాంగ్రెస్ విఫలం

- రైతుల ఓట్లను దండుకొని మోసం చేసిన రేవంత్
- మద్దతు ధర, బోనస్ ఇవ్వడంలోసర్కార్ మోసం
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, (ప్రజాభూమి ప్రతినిధి):

మద్దతు ఇచ్చి దాన్యం కొంటామని, సన్నవడ్లకు బోనస్ ఇస్తామన్న రేవంత్ 15 రోజులు గడిచినా దాన్యం గింజలు కొనడంలో పూర్తిగా విఫలం (మిగతా 2వ పేజీలో)

## కెనడాలో హిందూ ఆలయంపై దాడిని ఖండించిన ప్రధాని మోదీ

ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ విధ్వంసక ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ 5



## సీఎం సిద్ధరామయ్యకు లోకాయుక్త నోటీసు

మైసూర్ అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ కుంభకోణం కేసులో కీలక పరిణామం 5





## కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం దివాలా

- రేవంత్‌కు దమ్ముంటే రుణమాఫీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జికి నివేదిక ఇవ్వాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ పార్టీ వ్యవహారం 'ప్రచారం ఫుల్.. పనులు నిల్' అన్న చందంగా తయారైందని విమర్శించారు. సోమవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 2

## 'పట్టు' పరిశ్రమకు పునరుజ్జీవం

పంట మార్పిడిలో భాగంగా మల్బరి తోటలను పెంచాలి

- పోచంపల్లి ఇక్కత్, గద్వాల, నారాయణపేట చీరలకు ముడి సరుకు తెలంగాణలోనే ఉత్పత్తి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



5

## అధికారం కోసం అడ్డగోలు హామీలు

రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- సీఎం రేవంత్ హింసించే రాజు పులకేశిలా తయారైండు
- పదేళ్లలో ఘనంగా అభివృద్ధి
- ఏడాది పాలనలోనే వందేళ్ల విధ్వంసం
- ప్రజల గొంతును తడిగుడ్డతో కోశారు
- మీ పార్టీ పాలన వైఫల్యాలు చిత్ర గుప్తుడి చిట్టా అంత అయ్యాయి
- రాహుల్ గాంధీకీ కేటీఆర్ బహిరంగ లేఖ

5



## ఐపీఎల్ 2025 మెగా వేలం

వేదిక, డేట్లు ఇవేనా? 8



ప్రజాభూమి



# ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలి

## అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్, (ప్రజాభూమి ప్రతినిధి):

రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్‌ను ప్రత్యేక అధికారిగా నియమించింది. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడిక క్కడే పరిష్కరించాలని సూచించారు. ప్రత్యేకాధికారుల గా ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రం భీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు కృష్ణ ఆదిత్య, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా జిల్లాలకు ఆర్వీ కర్ణన్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేటకు అనితా రామచంద్రన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు డా.ఏ.శరత్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చ ల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు డి.దివ్య, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ నాగర్‌కర్నూల్ జిల్లాలకు రవి, వరంగల్, హనుమ కొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు టి.వినయ కృష్ణ రెడ్డి, మెద క్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు హరిచందన దాసరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కె.సురేంద్ర మోహన్ లను ప్రభుత్వం నియమించింది.



# థాంక్యూ సీఎం సార్

## హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంపుపై హర్షం

## ముఖ్యమంత్రిని కలిసిన సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు

హైదరాబాద్, నవంబర్ 4 : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో థాంక్యూ సీఎం సార్ అంటూ హాస్టల్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నివాసానికి తరలి వచ్చిన విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడారు. సీఎం రేవంత్ హాస్టల్ విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రంలో వారి సమస్యలను తెలుసు కున్నారు. సొంత హాస్టల్ భవన ం నిర్మించాలని పలువురు విద్యార్థులు ముఖ్యమంత్రిని కోరారు. స్థానిక అధికారులతో స్థల సేకరణ చేయిం చిన అనంతరం స్వంత హాస్టల్ భవనం మంజూరు చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. గత పదేళ్లలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తుందని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఐటీఐలను ఏటీసీలుగా మారు స్తున్నామని, త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పా టు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి



ప్రకటించారు. యువజన సంఘాలు బడిబ యట ఉన్న విద్యార్థులను బడి లో చేర్పించేలా చొరవ చూపా లని పిలుపునిచ్చారు. ఇది యువతరంపై ఉన్న అతి పెద్ద బాధ్యత... యువత విద్యను నిర్లక్ష్యం చేయొద్దని సూచించా రు. గంజాయి, డ్రగ్స్ అన్నిం టికంటే పెద్ద ప్రమాదకరం.. అలాంటి వ్యసనాల బారిన పడొద్దని రేవంత్ విద్యార్థులను హెచ్చరిం చారు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్దంగా ఉండాల ని, రాజకీయ పార్టీలు రెచ్చగొట్టే ప్రకటనలను విద్యార్థులు నమ్మొద్దని అన్నారు. విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమే.. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారు..సామాజిక స్పృహతో సమాజానికి సేవచేసే వారు సమాజంలో హీరోలు అవుతారని ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టం చేశా రు. పాఠశాలల్లో విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు గ్రూప్ డిస్కషన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉన్నత చదువులు చదువుకుని తెలంగా ణ పునర్నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలని సీఎం విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం దివాలా

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, నవంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ పార్టీ వ్యవహారం 'ప్రచారం ఫుల్.. పనులు నిల్' అన్న చందంగా తయారైందని విమర్శించారు. సోమవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు హామీని కూడా సరిగా అమలుచేయలేదని పేర్కొన్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలకు బకాయిలు చెల్లించక పోవడంతో విద్యుత్తు ఉ త్పత్తి ఇబ్బందికరంగా మారిందని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల పేరుతో అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక



వారిపై లాఠీలతో దాడి చేయిస్తున్నార ని మండిపడ్డారు. 17 పంటలకు మద్దతు ధరతోపాటు బోనస్ ఇస్తామ ని చెప్పి కేవలం సన్న వడ్లకు మాత్ర మే అంటూసన్నాయి నొక్కులు నొక్కు తున్నదని విమర్శించారు. 38.63 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉండగా, 22 లక్షల మందికే చేశార ని, అయినా రాహుల్‌గాంధీ మహారాష్ట్ర, జారండ్ ఎన్నికల ప్రచారం లో అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించారు. రేవంత్‌కు దమ్ముంటే రుణ మాఫీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జికి నివేదిక సమర్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలతో రైతు భరోసా కల్పిస్తామని చెప్పి అమలుచేయలేదని మండిపడ్డారు.

# కేంద్రం తెలంగాణకు ఏం చేసింది

(మొదటి పేజీ తరువాయి)

స్థూపం వద్ద చర్చకు రావాలని వారిద్దరకు పొన్నర్ ఈ సందర్భంగా సూచి ంచారు. ఈ కేంద్ర మంత్రులు ఇద్దరిలో తెలంగాణ డీఎన్ఏ ఉంటే ఏమైనా చేసే వారని.. కానీ వారిలో అది లేదంటూ మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మమ్మల్ని ప్రశ్ని ంచే ముందు గత పదేళ్లలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాల ని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి రాష్ట్రా నికి చేసింది శూన్య మని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో వరద నష్టంపై నివేదికను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తమ ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. అయితే వరదల వల్ల రూ. 10 వేల కోట్ల న ష్టం జరిగితే.. కేంద్రం మాత్రం కేవలం రూ. 4 వం దల కోట్లు మాత్రమే సాయం చేసిందని ఆయన ఆగ్ర హం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను బిఆర్ఎస్ పార్టీ రెచ్చకొట్టే కార్యక్రమం ముగిశాక.. వారికి న్యాయం చేయడానికి తాము వెళతామన్నారీ మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రం లోని సర్పంచ్‌ల అంశంపై బీఆర్ఎస్ నేతల చేస్తున్న ఆరోపణల పై



సైతం మంత్రి పొన్నం స్పందిం చారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో సర్పంచుల గురించి మాట్లాడ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ ఎస్ హయాంలో సర్పంచుల ఆత్మహ త్యలకు కారణం అయిన వారే నేడు వారికి మద్దతుగా ధర్నాలు చేస్తున్నార ని మండిపడ్డారు. రాష్ట్రంలో సర్ప ంచులు ఆందోళన చెందాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని స్పష్ట ం చేశారు. సర్పంచులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయం అందరికి తెలుసునని చెప్పారు. కాస్తా ఓపిక పట్టాలని ఈ సందర్భ ంగా సర్పంచులకు మంత్రి పొన్నం సూచించారు. వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి బకా యిలు చెల్లిస్తామని రైతులకు మంత్రి స్పష్టం చేశారు. సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడకండంటూ తెలంగా ణలోని సర్పంచులకు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు.

# ..ఆలయంపై దాడిని

## ఖండించిన ప్రధాని మోదీ

దిల్లీ: కెనడాలోని హిందూ ఆలయం లక్ష్యంగా జరిగిన దాడి ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఉద్దేశపూర్వ కంగా చేసిన ఈ విధ్వంసక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కెనడాలో భారత దౌత్యవేత్తలను బెదిరింపు లకు గురిచేసే పిరికిపంద యత్నాలు మరిం త భయంకరమైనవిగా పేర్కొన్నారు. ఇలాం టి హింసాత్మక చర్యలు భారత్ స్థైర్యాన్ని ఏమాత్రం బలహీనపరచలేవన్నారు. కెనడా ప్రభుత్వం చట్టపరంగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు మోదీ పేర్కొ న్నారు. కెనడాలో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు అక్కడి బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులకు తెగబడటం తీవ్ర ఆందోళన కలిగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయుల భద్రతపై కేంద్ర విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. 'ఉగ్రవా దులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నా ం. ఈ తరహా దాడుల నుంచి అన్ని ప్రార్థనాస్థ లాలను సంరక్షించాల ని మేం కెనడా ప్రభు



త్వాన్ని కోరుతున్నాం. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం ఆశిస్తున్నాం. కెనడా లో మా దేశీయుల భద్రత గురించి భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొ గ్గరు" అని జైస్వాల్ అన్నారు. బ్రాంప్టన్‌లోని ఆలయ కాంప్లెక్స్‌లో కొందరు ఖలిస్థానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్‌గా మారింది.

ఈ నేపథ్యంలో ఆలయం వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. దీనిని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో సైతం తీవ్రం గా పరిగణించారు. అక్కడి ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామ ని ఆయన పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఇదిలా ఉంటే.. ఇప్ప టికే ప్రభుత్వ, ప్రతిపక్ష నేతల మధ్య ఈ మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై విమర్శలు గుప్పుమ ంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరిన విషయం తెలిసి ందే. బీఆర్ఎస్ నేతలకు చిత్తశు ద్ధి ఉంటే.. వాడపల్లి నుంచి తాను చేయనున్న పాదయాత్ర కు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళన ను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలు సుకుందామంటూ ఛాలెంజ్ చేశారు. ఆరోజు చెప్పినట్టు గా.. ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైత న్య పాద యాత్రను చేసేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. అధికారంలో ఉన్నప్పు డే బీఆర్ ఎస్ నేతలు మూసీ పునరు జ్జీవనం కోసం ప్రయత్నాలు చేశారని అం దుకోసం మూసీ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్‌కు కూడా ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా ప్రాజెక్టు డిజైన్ కూడా చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రతి పక్షంలో కి వచ్చిన తర్వాత మాత్రం అసలు మూసీ ప్రక్షా ళనే తప్పు అన్నట్టుగా బీఆర్ఎస్ నేత



లు నానా రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డా రు. మూసీ సుందరీకరణ పై సూచనలు ఇవ్వాలని అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డు కోవడం సమంజ సం కాదని హెచ్చరించా రు. మూసీ మురికిలో ఉ ండేందుకు ప్రజలెవరూ సుముఖంగా లేర న్నారు.

మూసీ పరివాహక ప్రజలకు న్యాయం చేసేందుకు ఏమైనా సూచనలు ఉంటే చేయాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.



# ప్రజలు గొంతు తడిపే అద్భుత స్కీం అమృత్

(మొదటి పేజీ తరువాయి)

పగలు, పంతాలకు పోతే అభివృద్ధి చేయలేమని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేమని, అందుకే కలిసి కట్టుగా పనిచేద్దామని పిలుపు నిచ్చారు. కరీంనగర్‌లోని టీటీడీదేవ స్థానానికి నిధుల మంజూరు అంశంపైనా టీటీడీ చైర్మన్‌తో మాట్లాడినట్లు తెలిపిన కేంద్ర మంత్రి ఈ విషయ ంలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. సోమవారం కరీంనగర్, సిరిసిల్ల బైపాస్ రోడ్డు సమీపంలోని ప్రజారోగ్యశాఖ కార్యాలయం వద్ద విలీన గ్రామాల కోసం అమృత్ 2 స్కీం కింద ఫిల్టర్ బెడ్ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డితోపాటు స్థానిక బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేట ర్లు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మన దేశంలో 36 శాతం జనాభా నగరాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి పట్టణాల్లో నివ సించే జనాభా 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. ప్రస్తుతం పట్టణాల్లో నివసిస్తున్న ప్రతి వ్యక్తికి రోజుకు సగటున 136 లీటర్లు అవసరం. కానీ 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎంతో దూరదృష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతిఇంటికీ సరిపడా నీటిని అందించంతోపాటు, డ్రైనేజీసౌకర్యం కల్పించి నీటి భద్రతా నగ రాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో అమృత్ 1 (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్) పథకాన్నిప్రారం భించారని వెల్లడించారు. ప్రజల దాహార్తిని తీర్చేగొప్ప కార్యక్రమం అమృత్పథకం అన్నారు. అలాగే అమృత్ 2.0 పథకం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సి పాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. ఉమ్మడి కరీంన గర్ జిల్లాలో అమృత్1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షల రూపాయలు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షల రూపాయలున్నాయని వివరించారు. ఈ రోజు అమృత్ 2 పథకాన్ని ప్రారంభించుకోబోతు ండటం ఆనందంగా ఉంది. ఈ అమృత్ 2 కింద 145 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టు కున్నట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా కింద 56 కోట్ల 46 లక్షలను కేటాయిస్తుండగా రాష్ట్ర వాటా కింద 75 కోట్ల 74 లక్షల రూపా యలు,నగర పాలకసంస్థవాటా గా13 కోట్ల30 లక్షలు సమకూ ర్చుకోవాల్సి ఉందని అన్నారు. ఈ నిధులతో 10 ఎంఎల్ డీ ఫిల్టర్ ప్లాంట్, మెయిన్ లైన్, డిస్ట్రిబ్యూషన్ లైన్, విలీన గ్రామాల్లో నీటి ట్యాంకుల నిర్మాణాన్ని చేపట్టబోతున్నట్లు, రేకుర్తి గుట్ట పైన, మునిసిపల్ మార్కెట్ వాటర్ ట్యాంక్ దగ్గర ఎల్.ఎం.డి. కాలనీలో, సీతరాం పూర్ లో,తీగలగుట్టపల్లిలో, అల్గునూర్, ఆరే పల్లిగ్రామాల్లో ఆయా అభివృద్ధి పనులు చేప ట్టబోతున్నమని వివరించారు. మొత్తం159.55 కిలోమీటర్ల మేర పనులు చేయ బోతున్నా మని, రాబోయే రెండేళ్లలో ఈ పనులను పూర్తి చేసి మరో 10 వేల 500 కుటుంబాలకు మంచి నీటి కనెక్షన్లు అందించబోతు న్నట్లు వెల్లడి ంచారు.కరీంనగర్‌లో రాబోయే 30 ఏళ్ల కు తగినట్లుగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమృత్ నిధులను ఖర్చు చేస్తున్నట్లు, స్మార్ట్ సిటీ నిధులతో నగరాన్ని చాలా వరకు ఆకర్షణీయంగా తీర్చిదిద ్దతున్న సంగతి మీకు తెలిసిందే నన్నారు. స్మార్ట్ సిటీలో వచ్చిన నిధుల్లో 18 కోట్ల రూపాయలను వెచ్చించి హౌజింగ్ బోర్డు కాలనీ రిజర్వాయర్ పరిధిలోని 5 డివిజన్లకు త్వరలోనే 24 గంటలపాటు మంచి నీళ్ల సరఫరా చేయ బోతున్నమన్నారు.నేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమృత్ నిధులు రావడం కరీంనగర్ ప్రజలకు మంచి నీళ్లు అందిస్తూ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే అవకాశం లభించం ఆనందంగా ఉందన్నారు. రాజకీయాల కంటే అభివృద్ధి ముఖ్యమని ఎన్ని కల వరకే రాజకీయాలు. పగలు, పంతాలకు పోతే అభివృద్ధి చేయలేమని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేమన్న బండి అందరం కలిసికట్టుగా పని చేద్దామని, అభివృద్ధిలో కరీంనగర్‌ను ఆదర్శంగా నిలుపుదామని కోరారు.



# వడ్లు కొనడంలో కాంగ్రెస్ విఫలం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. సోమవారం కమలా పూర్ మండల వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభు త్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మె ల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండిరచిన వడ్లను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ హయాంలో రైతుల పంటలు మిల్లులకు చేరక ముందే సంచులు పంపించి, మిల్లులు, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు చేసి, ప్రతిగింజను కొనుగోలు చేసే చర్యలు చేపట్టారు.రేవంత్ సర్కార్ ఆరుగాలం పండిరచిన పంట దాన్యాన్ని నెలరోజు లైనా ఇప్ప టివరకు వడ్లు కొనడం లేదని ధ్వజ మెత్తారు. కోతులు, పందికొక్కులు పంటను నాశనం చేస్తుండగా, రైతులు కల్లాల కాడా కాపలా కాస్తున్నారని, ఎన్నికల సమయంలో రైతుల మద్దతు కోరిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వడంలేదు సరికదా ముఖ్యమంత్రిగా వడ్ల కొనుగోలు పై ఒక్క రోజైనా రివ్యూ చేపట్టారా ప్రశ్నించారు. రైతుల ఓట్లు వేయించుకున్న రేవంత్ వారి పంటలకు సకాలంలో మద్దతు ధర ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశా రు.రాష్ట్రంలో రైతులు పండిరచిన మక్కలను కొనుగోలు చేసేందుకు కేంద్రాలు లేవని,పత్తికి కనీస మద్దతు ధర కూడా అందడం లేదని కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పత్తికి మద్దతు ధర లేకపోవడం, మక్కలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ కపోవడంవల్ల రైతులను కాంగ్రెస్ తీవ్ర కష్టా ల్లోకి నెట్టిందని కౌశిక్ రెడ్డి అన్నారు.కరోనా సమయంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించిన విషయాన్ని గుర్తు చేసిన కౌశిక్ కేసీఆర్ రైతుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు ఆపారు కానీ, రైతు బంధు ఆపలేదని,10 సంవత్స రాల పాలనలో 11 సార్లు రైతులకు 72,815 కోట్ల రైతుబంధు అందించి ప్రజా, రైతుల సేవకు దయ్యార నికౌశిక్ రెడ్డిఅన్నారు. రైతులక గన్నిబ్యాగులు,టార్పా లిన్ కవర్లు వంటి చిన్న సహాయం కూడా చేయడానికి రేవంత్ రెడ్డికి సరైన తెలివి లేదా?" అని ప్రశ్నించారు. రాజకీయ నేతలు రైతుల పట్ల తమ బాధ్యతను మరచి పోవడం సరికాదని, రైతుల పక్షాన నిలబడి తక్షణమే స్పందించాలని ఎమ్మెల్యే కోరారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ సభ్యులు కళ్యాణి, లక్ష్మణ్, నవీన్, సింగిల్ విండో వైస్ చెర్మెన్ ఇంద్రసేనారెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్, కమలాపూర్ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, కమ లాపూర్ మాజీ ఎంపీటీసీలు అశోక్, మెండు రమేష్, మాట్లా వెంకటేశ్వర్లు, కమలాపూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఇతర గ్రామాల మాజీ సర్పంచులు, మాజీఎంపీ టీసీలు బీఆర్ఎస్ పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాల- మాల ఉప కులాల ఐక్యత సభ సక్సెస్

### ఇదే స్ఫూర్తి కొనసాగించి మాలల సత్తా చాటాలి

మేడి అంజయ్య ప్రజాభూమి ప్రతినిధి,

కరీంనగర్కరీంనగర్ లోని పద్మనాయక కల్యాణ మండపంలో లో ఆదివారం నిర్వహించిన మాల– మాల ఉప కులాల ఐక్యత అభివృద్ధి సమావేశం గ్రాండ్ సక్సెస్ అయిందని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు మేడి అంజయ్య అన్నారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి మాల కుల బాంధవులు భారీగా తరలి వచ్చారని మేడి అంజయ్య పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మాలలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేయాలని ఆయన సూచించారు. ఎస్సీ వర్గీకరణను మాలలు తీవ్రంగా వ్యతిరేకించాలని అవసరమైతే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంది

**రైతులు అధైర్య పడొద్దు**

**ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**

**బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారు, ప్రజలు నమ్మద్దు**

**ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

ప్రజాభూమి న్యూస్ ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మరియు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్యాక్స్ చైర్మన్ లు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం కూడా నవంబర్ 5 నుంచి 10 మధ్యలోనే వరి కొనుగోలు కేంద్రాలు, ధాన్యం సేకరణ జరుగింది. కానీ అనుకోకుండా ఈ వర్షాల వల్ల కావచ్చు రైతులకు పంట 20 రోజుల ముందుగానే వచ్చిందని ఎప్పుడైనా దీపావళి తరువాతనే కొనుగోలు మొదలు అయ్యేది కానీ 20 రోజుల ముందు వచ్చేసరికి రైస్ మిల్ లో ఆర్వో ప్రకటించే అంశంలో కొద్దిపాటి ఆలస్యం అయ్యిందని ప్రజలు ఈ విషయాన్నీ గ్రహిస్తున్నారు అని అన్నారు. కానీ గత ప్రభుత్వం చేసినటువంటి తప్పులు ఏవైతే ఉన్నాయో 10 సంవత్సరాలుగా రైతుల నుండి సేకరించినటువంటి ధాన్యాన్ని రైసుమిల్ లకు ఆర్వో ద్వారా మరియు ధాన్యం కు సంబంధించినటువంటి బియ్యం సేకరణ ఏదైతే ఉందో తిరిగి ఆ సేకరణలో గత ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. పది సంవత్సరాలు రైస్ మిల్లుల నుంచి రావలసిన 11 వేల కోట్ల రూపాయలను ధాన్యం సేకరణ అంశం ఒకటి కారణమైతే నిజంగా యాసంగి పంటలు ఈ ప్రభుత్వం మిల్లులకు ఇచ్చినటువంటి ధాన్యం ఏదైతే ఉందో తిరిగి బియ్యాన్ని సేకరించి అంశంలో కొంచెం లేటు జరగవచ్చు కానీ ప్రజల యొక్క డబ్బు, రైతులు డబ్బును రైస్ మిల్లర్లు దోచుకున్నది దోచుకున్నంత అనే విధంగా గత ప్రభుత్వం వాళ్లకు వత్తాసు పలికిందని అన్నారు. ఈప్రభుత్వం యాసంగి లో ఇచ్చిన పంట ధాన్యం ఏమున్నదో ఆ ధాన్యానికి సంబంధించినటువంటి బియ్యాన్ని పూర్తిగా రైస్ మిలర్ల నుండి తిరిగి సేకరించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం తీసుకొని ఇవాళ విజయాన్ని సాధించిందని అన్నారు. గత కాలంలో బీఆర్ఎస్ నాయకులు అకాల వర్షం వల్ల గాని, వడగాళ్ల వాన వల్ల గాని రైతాంగానికి నష్టం జరిగితే ఏ ఒక్కనాడు కూడా రైతులను ఆదుకున్న పాపాన పోలేదు, కానీ మొన్న యాసంగి కాలంలో వడగళ్ల వాన వల్ల రైతులకు ఇబ్బంది కలిగితే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి పదివేల రూపాయలు చెల్లించినటువంటి ఘనత ఈ కాంగ్రెస్ పార్టీది రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని అన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాల నుండి రైతాంగానికి రుణమాఫీ అనే కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకువస్తే పావలా, పావలా, పావలా ఇస్తే బ్యాంకులో వడ్డీకే పోయింది కానీ ఇయ్యాల రైతులకు అందింది ఏమీ లేదని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఉందో ఒక్కసారి రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత ని ప్రజలు అందరు గమనిస్తూనే ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ గత అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్న వచ్చిందని, ప్రజలు మర్చిపోతున్నారనే భయంతో ఉనికిని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే విధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నారని అన్నారు. ప్రజలు మొత్తం నమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రక్షాన హెచ్చరించారు.

మరి రైతులకు ఒకటే సూచన చేస్తున్నాం ఇవాళ వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేసి 'ఏ'గ్రేడ్ రకానికి 2320, సాధారణ వరి ధాన్యానికి 2300 ఇచ్చి రైతులు ఆర్థికంగా ఎదిగే విధంగా ఈ ప్రభుత్వం కార్యక్రమాన్ని తీసుకుంటుందని అన్నారు. దయచేసి దళారులకు వరి ధాన్యాన్ని అమ్ముకోవద్దన్నారు. మీకు సంబంధించిన డబ్బులు తొందరగానే పడతాయని, గత ప్రభుత్వంలో డబ్బులు వచ్చేసరికి దాదాపుగా నెల, రెండు నెలలు అయ్యేదని, కానీ మూడు రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతంగానికి డబ్బు వచ్చే విధంగా కార్యక్రమాన్ని తీసుకుంటుందని అన్నారు. కాబట్టి దయచేసి ప్రతి ఒక్కరు కూడా వారికి సంబంధించినటువంటి పాసుబుక్, పట్టగాని, మరి అదే విధంగా ఆధార్ లింకు ఉన్న బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఇస్తే త్వరగా డబ్బులు వచ్చే విధంగా కార్యక్రమాన్ని చేస్తూ, అదేవిధంగా సన్నబియ్యానికి ప్రత్యేకంగా 500 రూపాయలు బోనస్ ఇచ్చే కార్యక్రమం ఈ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ రైతు ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసమే పని చేస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం మీ జేబులు నింపుకోవడానికి పని చేసిందని అన్నారు. ఈ రైతాంగానికి ఒకటే సూచన బీఆర్ఎస్ పార్టీ యొక్క మొసలి కన్నీరు మాటలను నమ్మకండి మీకు ఏ సమస్య ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సూచిస్తే మేము సమస్యను పరిష్కరించడానికి ముందంజలో ఉంటామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

గన్నేరువరం మండలంలోని పారువెల్ల, ఖాసింపేట, పీచుపల్లి చీమలకుంటపల్లె, గోపాల్ పూర్, హనుమాజిపల్లి, మైలారం, సాంబయ్యపల్లి, యాస్వాడ, చాకలివానిపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని చూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ అల్వాల కోటి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువెరు శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు నల్ల చంద్రా రెడ్డి,వొడ్నల నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పరిపూర్ణ చారి,బుర్ర తిరుపతి గౌడ్,దుడ్డు మల్లేశం, రవీందర్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,చంద్రా రెడ్డి,ఆంజనేయులు,రాములు,అయా గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ,రైతులు,సెంటర్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



# బస్ సర్వీస్ ను పునరుద్ధరించాలి

ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

కరీంనగర్ నుండి వెంకట్రావుపల్లి, పొత్తూరు మీదుగా గన్నేరువరం– మైలారం, ఖాసీంపెట్ గ్రామాల్లో ప్రయాణించే బస్సును త్వరితగతిన పునరుద్ధరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డిలు సోమవారం డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డిని కలిసి వినతి పత్రం ఇవ్వడం అందించారు. ఈ సందర్భంగా వారు నిత్యం కరీంనగర్ కు వచ్చే ప్రజలు రాత్రి సమయంలో సరైన బస్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేందుకు సాయంకాలం బస్ లేకపోవడంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఉపేందర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి లు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. సాయంత్రం 5.30 కి ఒక బస్ సర్వీస్ ను, తిరిగి రాత్రి 8.30 కి ఒక బస్ సర్వీస్ ను నడపాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్ : వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తిమ్మాపూర్ బీ జే పి నాయకులు డిమాండ్ చేశారు వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు సోమవారం తిమ్మాపూర్ తహసీల్దార్ విజయకుమార్ కు బీ జే పి నాయకులు వినతి పత్రం ఇచ్చారు వరి కోతలు మొదలై నెల రోజులవుతున్న కూడా ఇంకా కేంద్రాల వారీగా రైస్ మిల్లులను అలాట్ చేయక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తుందని పేర్కొన్నారు కేవలం ఫోటోలకు ఫోజలిచ్చే వరకు మాత్రమే కేంద్రాలను ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించాలని అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు సరైన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని బీ జే పి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్,మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై ధాన్యాన్ని పోసి ప్రమాదాలకు కారణం కావొద్దు

**రోడ్లపై ధాన్యం కుప్పలు పోస్తే కఠిన చర్యలు.**

**విలేకరుల సమావేశంలో చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్**



చిగురుమామిడి:రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల పరదాలు కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనపడక ధాన్యము కుప్పకు ఢీకొని ప్రయాణికులు ప్రమాదాలకు గురైన సంఘటనలు చాలా ఉన్నాయని,రోడ్లపై ఎవరు కూడా ధాన్యాన్ని కుప్పలు పోయవద్దని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దని ఎస్సై రైతులను కోరారు. రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ పొలాల వద్ద,ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలని,నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు ఎస్సై హెచ్చరించారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు ధాన్యం కుప్పకు తగిలి ప్రమాదలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై ధాన్యం పోయవద్దని రైతులకు సూచిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై వివరించారు.



# ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

### ఉద్యమకారులు ఓరుగంటి ఆనంద్ పిలుపు

తిమ్మాపూర్, నవంబర్ 4

మానకొండూరు నియోజకవర్గం కేంద్రంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టి.యు.ఎఫ్) నియోజకవర్గ స్థాయి ముఖ్య సమావేశంను కన్వీనర్ ఎడ్ల జోగిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారుల మహా పాదయాత్ర సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఉద్యమకారులు, ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, జిల్లా ఫోరం కన్వీనర్కనకం కుమార స్వామి, పార్లమెంట్ కన్వీనర్ మోతే ఎల్లారెడ్డి, ఇతర ముఖ్యనాయకులు హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారులు మహా పాదయాత్రలో పాల్గొనడం జరుగుతుంది. తెలంగాణ ఉద్యమకా రులకు గుర్తింపు ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ మహా పాదయాత్ర రెండు రోజులు కొనసాగుతుంది అని పేర్కొన్నారు. ఈ యాత్రకు నలుమూలల నుండి తెలంగాణ ఉద్య మకారులు రాబోతున్నారు. కాబట్టి పార్టీ, కుల, మతా లకు అతీతంగా పెద్ద ఎత్తున ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా ఉద్యమకారులను గుర్తించిన ప్రభుత్వం వారి హామీలను కూడా వెంటనే అమలు చేయాలని, తెలం గాణ ఉద్యమకారుల ఫోరం నిరంతరం ఉద్యమకారుల పక్షాన కొట్లాడుతుందని చెప్పారు. తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మగౌరవ ప్రతిబింబించే ఈ యాత్రను విజయవంతం చేయవలసిందిగా పిలుపు నిచ్చారు. అనంతరం ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, జిల్లా ఫోరం కన్వీనర్ కనకం కుమార స్వామి, పార్లమెంట్ కన్వీనర్ మోతే ఎల్లారెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ ఎడ్ల జోగి రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షురాలు మెహరాజ్ ఉన్నిసా, దుంద్ర రాజయ్య, బీనపల్లి రాజయ్య, శరత్, చంద్రారెడ్డి, గడ్డం సంపత్, దేవనూరి సంజీవ్, భూమ సదానందం, బట్టి చంద్ర మౌళి, బాపురెడ్డి, మాధవరెడ్డి, మలయాళ తిరుపతి, సత్యనారాయణ రావు, నామాల శ్రీనివాస్ లతో పాటు ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న దర్శనానికి ఎన్ని గంటల సమయం పడుతుందో తెలుసా..!?

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం భక్తులు రద్దీ నెలకొంది. హరిహరులకు ఇష్టమైన మాసం కావడంతో కార్తీకదీపాలు వెలిగించి స్వామివారి సేవలో తరిస్తున్నారు. దర్శనానికి 4గంటల సమయం పడుతుంది. ముందుగా ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి అందరిని చల్లగా చూడు స్వామి అంటూ భక్తులు వేడుకున్నారు. కోడె మొక్కులతో పాటు తలనీలాలు సమర్పించుకొని తమ ఇండ్లకు భక్తులు బయలుదేరారు.

ప్రజాభూమి



# మాజీ సర్పంచ్‌లు అరెస్ట్

## పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

(ప్రజాభూమి బెజ్జంకి): బెజ్జంకి మండలంలో పలు గ్రామాల సర్పంచ్లు పెండింగ్ బిల్లుల విషయంపై హైదరాబాద్ కు బయలుదేరగా సర్పంచ్ లను రేగులపల్లె స్టేజ్ వద్ద అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.అప్పులు తెచ్చి గ్రామాల్లో శ్మశానవాటికలు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్ యార్డులు వంటి అనేక అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు.ఆయా పనులకు సంబంధించి 2019నుంచి 2024వరకు బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో బిల్లులు చెల్లించాలని సీఎం,గవర్నర్ సహా అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవట్లేదని, శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వస్తున్న మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం సరికాదని మాజీ సర్పంచ్ లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాల్సింది పోయి శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న తమని అక్రమ అరెస్ట్ లు చేయటం బాధాకరం అని పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు అన్నాడి సత్యనారాయణ రెడ్డి,రావుల మొండయ్య,పెంటమీది శ్రీనివాస్,టేకు తిరుపతి,కర్రావుల సరోజన మల్లేశం,నలువాల అనితస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అనుపురం గ్రామపంచాయతీ సెక్రటరీకి బీజేపీ వినతి

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ: వరి ధాన్యం కొనుగోలు వెంటనే చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్ సమక్షంలో బీజేపీ నాయకులు అనుపురం గ్రామపంచాయతీ సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో కొనుగోలు కేంద్రాలకు రైతులు వరి ధాన్యం తీసుకొచ్చి ఇబ్బందులు పడుతున్నారని కొనుగోలు వెంటనే జరపాలన్నారు. వారితో శక్తి కేంద్రం ఇన్చార్జ్ తిప్పర వేణి రాజు, బూత్ అధ్యక్షులు ఎర్రం లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.



## శివోహం

ప్రజాభూమి ప్రతినిధి, సికింద్రబాద్ : కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరివేసేలా దేవాదాయ శాఖ 'సామూహిక కార్తీకమాస దీపోత్సవ వేడుకలు' వైభవోపేతంగా నిర్వహిస్తుంది. అందులో భాగంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ఆదేశముల మేరకు కార్తీక మాస మొదటి సోమవారము సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి దేవస్థానం ఉపాలయంలోని మహా కాళేశ్వర స్వామికి ఉదయం రుద్రాభిషేకము, అన్నముతో అభిషేకము నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో సాయంత్రము నిర్వహించిన కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కార్తీక మాస ప్రాశత్యం గురించి ఆలయ ప్రధానార్చకులు బి రామతీర్థ శర్మ వినసొంపుగా ప్రవచించగా, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని దేవాదాయ శాఖ సహాయ కమీషనర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి గుత్తా మనోహర్ రెడ్డి తెలిపారు.




## విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ ఆద్వర్యంలో సంబరాలు

ప్రాజభూమి ప్రతినిధి తిమ్మాపూర్ : కరీంనగర్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఎస్సీ బాలుర హాస్టల్లో నగర కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ఆద్వర్యంలో విద్యార్థులతో కలిసి సంబరాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ఆధ్వర్యంలోనీ హాస్టళ్లు, గురుకులాల,ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియూ కాస్మొటిక్ చార్జీలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం విద్యార్థులు ప్ల కార్డులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్కి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో పులి ఆంజనేయులు,పద్మాకర్ రెడ్డి,బోనాల శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టభద్రులందరూ బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలి

**యువజన సంఘం నాయకులు తూముల రమేష్ యాదవ్**

(ప్రజాభూమి బెజ్జంకి): పట్టుభద్రులైన యువత స్వీయ బాధ్యతతో ఓటు నమోదు చేసుకోవాలని యువజన సంఘం నాయకులు తూముల రమేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జరగబోయే పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటు నమోదుపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన బెజ్జంకి లో తెలిపారు.ఉమ్మడి జిల్లాల పట్టుభద్రులు శాసన మండలి ఎన్నికల సందర్భంగా విధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు.2021 నవంబర్ లో పట్టభద్రులు అయిన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలినీ తెలియజేశారు.ఎలాంటి సందేహాలు ఉన్నచో, ఎవరైనా నమోదు వివరాల కోసం ఈ నెంబర్ కి 9652140602,8374161001,9440022143 సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రవి కుమార్,సాన వేణు పటేల్,మహేష్ తదితరులుపాల్గొన్నారు



## సాహితి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ: వేములవాడ పట్టణంలో ఈశ్వర గారి ముక్తేశ్వరి ఫౌండేషన్, సాంఘిక, సామాజిక, సాహితి సేవా సంస్థ వేములవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పలువురికి అవార్డులను ప్రదానోత్సవం చేశారు.

# 6 గురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు బెజ్జంకి పోలీసుల దాడి**



(ప్రజాభూమి బెజ్జంకి): బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లేపల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, బెజ్జంకి పోలీసులు వెళ్లి రైడ్ చేయగా 06 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3690/- వేల రూపాయలు, 6 మొబైల్ ఫోన్లు,స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడిన అందరి నివాసం గుంటూరు పల్లి కల్లేపల్లి,మండలం బెజ్జంకి.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు,బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో,పట్టణాలలో,ఫామ్ హౌస్ లలో,ఇళ్ళల్లో పేకాట,బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445,8712667446,8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## రాజన్న సేవలో ఫోక్ సింగర్ నక్క శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఫోక్ సింగర్ నక్క శ్రీకాంత్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సోమవారం స్వామివారికి ప్రత్యేక రోజు నేపథ్యంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామివారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అధిక భక్తులు ఆలయానికి వచ్చారు.

**కార్తీక మాస సోమవారం.. ఆలయంలో ప్రత్యేక పూజలు**

కార్తీక మాస మొదటి సోమవారం నేపథ్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు చేస్తున్నారు. పరివార దేవతార్చన అభిషేకాలు సైతం చేసినట్లు తెలిపారు. కార్తీకమాసం అనగానే హరిహరులకు ఇష్టమైన మాసమని వేములవాడ రాజన్న ఆలయ ప్రధానార్చకులు అప్పల బీమా శంకర శర్మ అన్నారు. ఈ మాసంలో హరిహరులను పూజించడం ద్వారా సకల శుభాలు కోరిన కఠోరికలు తీరుతాయని, సాయంత్రం లింగార్చన ఉంటుందని చెప్పారు.

# తహశీల్దార్‌కి బీజేపీ నేతల వినతి

**దొడ్డు వడ్లకు కూడా 500 బోనస్ చెల్లించాలి**

(ప్రజాభూమి బెజ్జంకి): బీజేపీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో బెజ్జంకి మండలంలోని 18 గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలలో తక్షణమే వడ్లను కొనుగోలు చేయాలని మరియు రైతు పండించిన అన్ని రకాల వడ్లకు క్వింటాల్ కి 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని మరియు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీటి సౌకర్యం,మెడికల్ కిట్ మరియు టెంట్లు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బెజ్జంకి మండలంలోని18 వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి నేటికి 20రోజుల గడుస్తున్న రైతులు పండించిన వడ్లను కొనుగోలు చేయడం లేదని,తక్షణమే ఎలాంటి ఆంక్షలు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని,రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు క్వింటాల్ కి 500 రూపాయలు బోనస్ తక్షణమే ఇవ్వాలని,లేదంటే రానున్న రోజుల్లో రైతుల పక్షాన రాస్తారోకలు ధర్నాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు దొమ్మాటి రాములు,గైని రాజు,సంగ రవి,తూముల రమేష్,గంప రవికుమార్,బొప్పెన అజయ్, వద్లూరు శ్రీనివాస్,సాన వేణు,గాండ్ల శ్రీనివాస్,బోనగం నరేష్,ఎల్లం మహేందర్ తదితరులు పాల్గొన్నారు



# తెలుగు వర్సిటీలో స్పాట్ అడ్మిషన్లు

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించే వివిధ కోర్సులకు 2024%-%2025వ విద్యా సంవత్సరానికి గాను ప్రవేశ ప్రక్రియను చేపడుతున్నట్లు తెలుగు వర్సిటీ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.ఏ.అనువర్తిత భాషా శాస్త్రం, బి.ఎఫ్.ఏ, ఎం.ఎఫ్.ఏ, ఎం.ఏ.కర్ణాటక సంగీతం, ఎం.పి.ఏ.నృత్యం, ఎం.పి.ఏ రంగస్థల కళలు, ఎం.పి.ఏ జానపద కళలు, పీజీ డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు, డిప్లొమా ఇన్ జ్యోతిషం, సర్టిఫికెట్ ఇన్ జ్యోతిషం, పీజీ డిప్లొమా ఇన్ యోగా, పీజీ డిప్లొమా ఇన్ డిక్షనరీ మేకింగ్, పీజీ డిప్లొమా ఇన్ తెలుగు లాంగ్వేజ్ టీచింగ్, డిప్లొమా%-%మిమిక్రీ, డిప్లొమా ఇన్ ఇంద్రజాలం, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ ఇన్ విజువల్ కమ్యునికేషన్, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ ఇన్ ఇంటీరియర్ డిజైన్, సర్టిఫికెట్ ఇన్ అనిమేషన్ అండ్ వీ.ఎఫ్.ఎక్స్, సర్టిఫికెట్ ఇన్ ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ కోర్సుల్లో కొన్ని సీట్లు మిగిలి ఉన్నందున వీటి భర్తీ నిమిత్తం నవంబరు 6వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తెలుగు వర్సిటీ బాచుపల్లి క్యాంపస్‌లో స్పాట్ అడ్మిషన్స్ ద్వారా ప్రవేశాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఎస్సీ, ఎస్సీ, బీసీ, స్పోర్ట్స్, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూస్ ధృవీకరణ పత్రాలు, ఇన్‌కమ్ సర్టిఫికెట్స్‌ను తనిఖీ చేయించుకుని నిర్ణీత ఫీజును చెల్లించి ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఇతర వివరాల కోసం తెలుగు వర్సిటీ వెబ్‌సైట్‌లో లేదా 8520866582 ఫోన్ నంబరులో సంప్రదించాలని సూచించారు.



# కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

**: మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

లిస్పందన : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప.గో., పల్నాడు జిల్లాల ప్రజాప్రతినిధులు, కూటమి నేతలతో సోమవారం నాడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండుజిల్లాల ఇంచార్జ్ మంత్రిగా హెూదాలో ఇరు జిల్లాల నాయకులతో మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు పై స్థానిక ఎమ్మెల్యేలు, కూటమి నేతలు దృష్టి పెట్టాలని కోరారు. ఓటరు నమోదులో సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కూటమి నేతలకు సూచించారు. గతంలో మాదిరిగానే పట్టభద్రుల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సమాయత్తంగా ఉండాలన్నారు. 6వ తేదీకి ఓటరు నమోదు పూర్తవుతున్న నేపథ్యంలో త్వరితగితన ఓట్ల నమోదు చేయాలని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



# సీనియర్ ఐఏఎస్ అధికారికి తప్పిన ప్రమాదం

సూర్యాపేటలో రోడ్డు ప్రమాదానికి గురైన వాణి ప్రసాద్

విజయవాడ, నవంబర్ 4 ( ప్రజాభూమి ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ రోడ్డు ప్రమాదం నుండి తప్పించుకున్నారు. మునగాల మండలం ఆకుపాముల వద్ద వాణిప్రసాద్ ప్రయానిస్తున్న కారు ముందు వెళ్తున్న మరో కారును క్రాస్ చేయబోయి ఎదురుగా వెళ్తున్న కారును ఢీ కొట్టి పొలాల్లోకి దూసుకువెళ్ళింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి సీనియర్ ఐఏఎస్ అధికారి వాణి ప్రసాద్ అని గుర్తించిన స్థానికులు సహాయ చర్యలు ముమ్మరం చేసి సూర్యాపేట జిల్లా ఉన్నతధికారులకు సమాచారం అందించారు. రోడ్డు ప్రమాదం నుండి వాణి ప్రసాద్ బయట పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది.**

హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం వివరాలను కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ ను సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నేనున్నానని.. మీకేం కాదని!

## సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా

**రూ.లక్ష ఆర్థికసాయం.. భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ**

ఖమ్మం : కాంగ్రెస్ పార్టీని... తనను నమ్ముకుని రాజకీయాల్లో చురుగ్గా పనిచేసిన కార్యకర్త చింతల సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు. రూ. లక్షను ఆర్థికసాయంగా అందించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సుజాత కుటుంబాన్ని ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆమె పిల్లల భవిష్యత్తు తాము చూసుకుంటామని వారిరువురు హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ జగన్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.



# ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

## ఆటపాటలతో సాగిన కార్తీక మాస వన సమారాధన

హైదరాబాద్ : అల్లూరి క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్ లోని బొటానికల్ గార్డెన్ లో కార్తీక మాస వన భోజన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఫ్యామిల్లీ గేదరింగ్ ఈవెంట్ ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరిగింది. నగరంలో నివాసముంటున్న ఏపీలోని కృష్ణాజిల్లాకి చెందిన క్షత్రియ కుటుంబాలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని ఆనందోత్సహాల మధ్య గడిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో డ్రాయింగ్ పోటీలతో పాటు మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, తంబోలా, బియ్యంలో పెసర పప్పును వేరటం వంటి పోటీల్లో చిన్న పెద్ద తేడా లేకుండా పోటీపడ్డారు. కార్యక్రమం ఆసాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. రిటైర్డ్ రైల్వే సూపరింటెండెంట్ కేవీ ఆర్ ఆర్ వర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రముఖులు తేళ్ల రాంబాబు, జేవీరాజు, డీ ఎస్ రాజు, బుల్లి తెర నటుడు డి. కృష్ణంరాజులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డీ ఆర్ కే రాజు, తేళ్ల మమతా రాంబాబు, మహిళి సురేష్ రాజు, జగతాపురావు కోటేశ్వరరావు తదితరులు నిర్వహించారు. కేవలం వన భోజన కార్యక్రమాలే కాకుండా తరుచుగా ఫ్యామిల్లీ గేదరింగ్ ఈవెంట్ నిర్వహణకు సంఘం దృష్టి సారించాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. ఈ క్రమంలో సంఘం బలోపేతానికి కార్యచరణ ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. 2025 సంవత్సరానికి ముద్రించనున్న డైరీకి ఆర్థిక చేయూతనందించిన దళపతిరావు సునీల్ వర్మకు సంఘం ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# ఆరుషిని ఆదుకోండి



నల్లగొండ జిల్లా వాసి బ్రతుకుదెరువుకి హస్తినాపురం లో నివాసముం టున్న అయితగోని రవి మమత దంపతుల ఏకైక కుమార్తె ఆరుషి (23) నెలలు వయస్సు గల పాపకి స్పయిన్ కార్ట్ లో కంతి ఏర్పడింది దీన్ని ఈ ఏడాది ఏప్రిల్ 27న హైదరాబాద్ మెడికవర్ హాస్పిటల్ లో సర్జరీ చేసి వైద్యులు తొలగించారు,తిరిగి మళ్లీ అదే కంతి అదే ప్లేస్ లో ఏర్పడింది దీన్ని మళ్లీ సర్జరీ చేసి తొలగించాలని వైద్యులు సూచించారు ఆగస్టు 20 మంగళవారం రోజున వైద్యులు సుమారు 6గంటల పాటు శ్రమించి వైద్యులు సర్జరీ చేసి కంతిని తొలగించారు,అయితే ఈ సర్జరీ తరువాత మళ్ళీ ఇటువంటి సమస్య రాకుండా ఉండేందుకు కీమో పోర్ట్ ప్లేస్‌మెంట్ చేసి కీమో తెరపీ ట్రీట్మెంట్ స్టార్ట్ చేయాలని వైద్యులు సూచించారు,ఈ కీమో మొత్తం 8 సెషన్స్ పెట్టాలి అని డాక్టర్లు చెప్పగా ప్రస్తుతం అరెటే హాస్పిటల్ గచ్చిబౌలి లో మూడవది సెషన్ జరుగుతుంది ఒక్క సెషన్ కి సుమారు 2 లక్షలు/- ఇతర వైద్య పరీక్ష లు కలుపుకొని మొత్తం చికిత్స కార్చు సుమారు 10 లక్షల వరకు ఇంకా ఇంకా కావాలి ఇప్పటికే 2 సర్జరీలకి 8 లక్షల తండ్రి అప్పులు చేసి ఉన్నాడు దయచేసి దాతలు క్యాన్సర్ చికిత్స కోసం దయచేసి దాతలు తమకి తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా.

# వంద శాతం ఖచ్చితత్వంతో సమగ్ర సర్వే

**అనురాగ్ జయంతి**

హైదరాబాద్, (ప్రజాభూమి ప్రతినిధి): వంద శాతం ఖచ్చితత్వంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సమర్థవంతంగా చేపట్టాలని ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి సూచించారు. జోనల్ పరిది లో ని అన్ని సర్కిల్ లో ఈ నెల 6వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సోమవారం ఖైరతాబాద్ లో జోనల్ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ... నవంబర్ 6 నుంచి ప్రారంభమయ్యే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నమోదు చేయాలని సూచించారు. ఖైరతాబాద్ జోన్ పరిధిలో వేల ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టేందుకు ఎన్యుమరేటర్లను, సూపర్ వైజర్లను నియమించామని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్ 150 ఇండ్లు సర్వే చేయాల్సి ఉంటుందని తెలిపారు.




ఏదేని సందేహాలు ఉన్నట్లైతే ఎప్పటికప్పుడు సంబంధిత సూపర్ వైజర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాల మేరకు సర్వే నిర్వహించాలని తెలిపారు. సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్ ను అతికించాలని సూచించారు. సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించడంతో పాటు సర్వే ప్రక్రియలో అవసరమైన సహాయం అందించాలన్నారు. హెూల్డ్స్ షెడ్యూల్ సర్వే ఫారం, హౌస్ లిస్టింగ్ ఫారం, ఎన్యుమరేటర్ మార్గదర్శకాలు, స్టిక్కర్ తదితరాల గురించి వివరించారు. సర్వే నిర్వహణ, ఫారం నింపే విధానం ఇతర ముఖ్య వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సర్వే సమయంలో ఎదురయ్యే పలు సమస్యలు, వాటిని అదిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం సర్వే విషయమై పలువురు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. జోనల్,సర్కిల్ అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా టోల్ గేట్స్ కనుమరుగు

## త్వరలో మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో సిస్టమ్ అమలు

న్యూఢిల్లీ, నవంబర్ 4 ( ప్రజాభూమి ప్రతినిధి ): దేశంలోని అన్ని టోల్ గేట్స్ ను మూసివేయాలని కేంద్రం జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ నిర్ణయించింది. ఇకపై వాహనదారుల నుంచి టోల్ ఫీజును వసూలు చేసేందుకు ఫీల్డ్ ఎక్విప్‌మెంట్, సెన్సర్లతో కూడిన సరికొత్త మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్) టోల్ కలెక్షన్ వ్యవస్థలు అందుబాటులోకి రానున్నాయి. రహదారులపై వాహనాలు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగేందుకు వీలుగా భౌతిక టోల్ ప్లాజాలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్న జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ).. దేశంలోనే తొలిసారి ఢిల్లీలోని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్ టోల్ కలెక్షన్ వ్యవస్థ ద్వారా టోల్ ఫీజును వసూలు చేసేందుకు బ్యాంకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది.

ఈ ప్రణాళిక విజయవంతమైతే మొత్తం 28 కి.మీ. పొడవు ఉండే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఒక్క టోల్ ప్లాజా మాత్రమే ఉంటుంది. ఆ రహదారిపై ప్రయాణించే



వాహనాల నుంచి ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్ టోల్ కలెక్షన్ వ్యవస్థ సేకరించి, పంపే డాటా ఆధారంగా సదరు వినియోగదారుల ఫాస్టాగ్ వాలెట్ నుంచి బ్యాంకే టోల్ ఫీజును రాబడుతుంది. ఒకవేళ టోల్ ఫీజును చెల్లించకపోతే ఆ విషయం వెహికల్ పోర్టల్‌తోపాటు ఫాస్టాగ్ యాప్‌లో కనిపిస్తూ ఉంటుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్ టోల్ కలెక్షన్ వ్యవస్థ విజయవంతమైతే ఇతర ఎక్స్‌ప్రెస్‌వేలపై ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్‌ఏఐభావిస్తున్నది.



చేవెళ్ల ఎక్సైజ్ కార్యాలయంలో ముగిసిన రాజ్ పాకల, నాగేశ్వర్ రెడ్డి ల విచారణ. మధ్యాహ్నం 1.40 గంటల నుంచి 8.10 గంటల వరకు సాగిన విచారణ

# దేశీయ సూచీలకు నష్టాలు..

**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అనిశ్చితి, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, విదేశీ సంస్థాగత మదుపర్ల నిధుల ఉపసంహరణ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవి చూస్తున్నాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన మార్కెట్లు ఆ తర్వాత భారీగా దిగజారాయి.**



దేశీయ సూచీలకు భారీ నష్టాలు.. 79 వేల దిగువకు సెన్సెక్స్.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అనిశ్చితి, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, విదేశీ సంస్థాగత మదుపర్ల నిధుల ఉపసంహరణ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవి చూస్తున్నాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన మార్కెట్లు ఆ తర్వాత భారీగా దిగజారాయి. ఈ నష్టాలతో సెన్సెక్స్ 79 వేల దిగువకు పడిపోయింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే భారీ నష్టాలను మూటగట్టుకుంటోంది .

శుక్రవారం ముగింపు (79, 724)తో పోల్చుకుంటే 10 పాయింట్ల స్వల్ప నష్టంతో 79, 713 వద్ద సోమవారం ఉదయం మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత వేగంగా నష్టాల బాట పట్టింది. ఒక దశలో దాదాపు 1200 పాయింట్లు కోల్పోయి 78, 515 వద్ద కనిష్టానికి చేరుకుంది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 1190 పాయింట్ల నష్టంతో 78, 533 వద్ద కొనసాగుతోంది. చాలా రోజుల తర్వాత 79 వేల దిగువకు పడిపోయింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ఫ్రంట్‌లైన్ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తుతున్నాయి. నిఫ్టీ ప్రస్తుతం 3976 పాయింట్ల నష్టంతో 23, 906 వద్ద కొనసాగుతోంది. 24 వేల దిగువకు పడిపోయింది.

సెన్సెక్స్‌లో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, టెక్ మహీంద్రా, పెట్రోనాట్ ఎల్ఎన్‌జీ, సిప్లా షేర్లు లాభాలు అందుకుంటున్నాయి. పీవీఆర్ ఐనాక్స్, ఐఓసీ, హీరో మోటోకార్ప్, ఆర్తి ఇండస్ట్రీస్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ ప్రస్తుతం 888 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 415 పాయింట్ల నష్టంతో ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.07గా ఉంది.

## తగ్గిన బంగారం ధర..
### 95 వేల దిగువకు వెండి

బంగారం, వెండి ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. బంగారం వెయ్యికి పైగా తగ్గగా.. వెండి కిలో రూ.95వేల దిగువకు చేరింది. పండగలు, వివాహాది శుభకార్యాల నేపథ్యంలో ఇటీవల వరుసగా దూసుకెళ్లిన బంగారం, వెండి ధరలు కాస్త నెమ్మదించాయి. సోమవారం కాస్త తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర రూ.1300 మేర తగ్గి రూ.81,100కు చేరినట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర గురువారం గరిష్ఠంగా రూ.82,400 మేర పలికిన సంగతి తెలిసిందే. ఇటీవల కాలం లక్ష రూపాయల మార్కు దాటిన కిలో వెండి ధర సైతం దిగొచ్చింది. గురువారం రూ.99,500 పలకగా.. దిల్లీలో సోమవారం దీని ధర రూ.4600 తగ్గి రూ.94,900కు చేరింది. బంగారం వర్తకులు, రిటైలర్ల నుంచి ఆశించిన మేర డిమాండ్ లేకపోవడంతో బంగారం, వెండి ధరల తగ్గుముఖం పట్టడానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ఔన్సు 2740 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి ఔన్సు 32.80 డాలర్లుగా ఉంది.

నవంబర్ 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు, 7న ఫెడరల్ రిజర్వ్ 7న వడ్డీ రేట్ల ప్రకటన వంటి ప్రధాన ఈవెంట్లు ఈ వారంలో ఉన్నాయి. ప్రస్తుతం ఒపీనియన్ పోల్స్ ప్రకారం రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్, డెమోక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్ మధ్య పోటాపోటీ నెలకొంది. మరో వైపు ఫెడ్ ఈ వారంలో 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ తగ్గించొచ్చని భావిస్తున్నారు. ఈ రెండు అంశాలు ఈ వారం బంగారం ధరలను దిశా నిర్దేశం చేయొచ్చని అనలిస్టులు చెబుతున్నారు. చైనా కూడా ఈ వారంలో ఉద్దీపన ప్యాకేజీ ప్రకటించే అవకాశం ఉండడంతో ఇది కూడా అంతర్జాతీయంగా బంగారం ధరలను ప్రభావితం చేయొచ్చని భావిస్తున్నారు.



## తగ్గిన అశోక్ లేలాండ్ వాహన విక్రయాలు

అశోక్ లేలాండ్‌కు సంబంధించిన మొత్తం వాహన విక్రయాలు గత నెల అక్టోబర్‌లో 9 శాతం తగ్గి 15,310 యూనిట్లకు చేరుకున్నాయి. హిందూజా గ్రూప్‌కు చెందిన వాణిజ్య వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ వాహన అమ్మకాలు..అక్టోబర్‌లో 9 శాతం క్షీణించి 15,310 యూనిట్లకు పడిపోయాయని తెలిపింది. ఈ సంస్థ గతేడాది అక్టోబర్‌లో మొత్తం 16,864 వాహనాలను విక్రయించింది. ఈ అక్టోబర్‌లో ఎగుమతులతో సహా మొత్తం మధ్యస్థ, భారీ వాణిజ్య వాహన విక్రయాలు 9,408గా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే నెలలో విక్రయించిన 10,185 వాహనాలతో పోలిస్తే ఈ అక్టోబర్‌లో విక్రయాలు 8 శాతం పడిపోయాయని కంపెనీ తెలిపింది. తేలికపాటి వాణిజ్య వాహనాల విక్రయాలు కూడా ఏడాది




ప్రాతిపదికన 12 శాతం తగ్గి 5,902 యూనిట్లుగా నమోదయ్యాయి. 2024 అక్టోబర్‌లో మొత్తం దేశీయ వాణిజ్య వాహనాలు, తేలికపాటి వాణిజ్య వాహన విక్రయాలు 11 శాతం తగ్గి 14,067కు చేరుకున్నాయి. ఇదే శ్రేణి వాహన విక్రయాలు గతేడాది అక్టోబర్‌లో 15,759 యూనిట్లుగా నమోదయ్యాయి.

## వచ్చే ఏడాది జియో ఐపీఓ..?

ముంబయి: రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన టెలికాం విభాగం జియో వచ్చే ఏడాది పబ్లిక్ ఇష్యూ కు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 100 బిలియన్ డాలర్ల విలువతో మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిటైల్ విభాగం ఐపీఓకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ 'రాయిటర్స్' తన కథనంలో పేర్కొంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి జియో, రిటైల్ విభాగాలను ఐపీఓకు తీసుకురానున్నట్లు ముకేశ్ అంబానీ 2019లోనే ప్రకటించారు. ఈ తర్వాత దాని గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఇటీవల కాలంలో కేకేఆర్, జనరల్ అట్లాంటిక్, అబుధాభి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ నుంచి డిజిటల్, టెలికాం, రిటైల్ వ్యాపారాల కోసం 100 బిలియన్ డాలర్ల విలువ వద్ద 25 బిలియన్ డాలర్లను రిలయన్స్ సమీకరించింది. ఈ క్రమంలో వచ్చే ఏడాది జియోను ఐపీఓకు తీసుకొచ్చేందుకు రిలయన్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. స్థిరమైన వ్యాపారం, ఆదాయంతో 47 కోట్ల మంది చందాదారులతో పెద్ద టెలికాం కంపెనీగా జియో కొనసాగుతుండడంతో దీన్ని తొలుత ఐపీఓకు తీసుకురావాలని రిలయన్స్ యోచిస్తోంది. రిటైల్ వ్యాపారంలో మాత్రం ఇప్పట్లో ఐపీఓకు వచ్చే సూచనలు కనిపించడం లేదు.






# రూ.10.23 లక్షలకే కొత్త ఫ్రెంచ్ బ్రాండ్ కారు

**ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ సిట్రోయెన్ భారతదేశంలో 'ఎయిర్‌క్రాస్ ఎక్స్‌ప్లోరర్' కారును లాంచ్ చేసింది. ఈ స్పెషల్ ఎడిషన్ ప్లస్, మ్యాక్స్ అనే రెండు వేరియంట్‌లలో లభిస్తుంది. దీని ధరలు రూ. 10.23 లక్షల నుంచి రూ. 14.79 లక్షల (ఎక్స్ షోరూమ్, ఇండియా) మధ్య ఉన్నాయి.**

సిట్రోయెన్ ఎయిర్‌క్రాస్ ఎక్స్‌ప్లోరర్ ఎడిషన్ పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం. అయితే ఇది దాని స్టాండర్డ్ వెర్షన్ కంటే కూడా కొంత భిన్నంగా ఉంటుంది. ఇందులో ఎయిర్‌క్రాస్ హుడ్ గార్నిష్, బాడీ డీకాల్స్ వంటివి ఉన్నాయి. లోపల వెనుక సీట్లు ఎంటర్‌టైన్‌మెంట్ కోసం డిస్‌ప్లే కూడా ఉంటుంది. డాష్ కెమెరా, ఫుట్‌వెల్ లైటింగ్, ఇల్యూమినేటెడ్ సిల్ ప్లేట్‌లు కూడా ఇందులో గమనించవచ్చు.

డిజైన్, ఫీచర్స్ పరంగా అప్డేట్స్ పొందిన ఈ కారు 82 హార్స్ పవర్ ప్రొడ్యూస్ చేసే 1.2 లీటర్ న్యాచురల్లీ ఆస్పిరేటెడ్, 110 హార్స్ పవర్ అందించే 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్స్ పొందుతుంది. ఇంజిన్స్ వరుసగా 5 స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్, 6 స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఎంపికలను పొందుతాయి.

**లక్షల ఖరీదైన బైకులు: మరింత కొత్తగా..**

మారుతున్న ఉద్గార ప్రమాణాలకు అనుకూలంగా.. చాలా వాహన తయారీ సంస్థలు బైక్‌లను అప్‌డేట్ చేయడానికి సిద్ధమయ్యాయి. ఈ జాబితాలో బీఎండబ్ల్యూ మోటోరాడ్ కూడా చేరింది. ఇది ఒకేసారి నాలుగు బైకులను (ఎస్ 1000 ఆర్, ఎం 100...

పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని టయోటా మోటార్ కార్పొరేషన్‌కు సుజుకీ మోటార్ కార్పొరేషన్ సరఫరా చేయనుంది. ఈ మేరకు ఇరు సంస్థలు తమ సహకారాన్ని మరింత విస్తరింపజేశాయి. ఈ మోడల్‌ను 2025 ప్రార

**టీవీఎస్ రికార్డ్..**
**4.89 లక్షల వాహనాలు అమ్మేసింది!**

ముంబై: టీవీఎస్ మోటార్ కంపెనీ విక్రయాలు అక్టోబర్‌లో రికార్డు గరిష్టానికి చేరాయి. గత నెలలో మొత్తం అమ్మకాలు 4.89 లక్షలుగా నమోదయ్యాయి. కంపెనీ నెలవారీ విక్రయాల్లో ఇదే ఇప్పటి వరకు అత్యధికం.

**లాంచ్‌కు సిద్ధమవుతున్న మారుతి సుజుకి ఫస్ట్ ఎలక్ట్రిక్ కారు ఇదే..**

భారతీయ మార్కెట్లో అమ్మకాల పరంగా అగ్రగామిగా ఉన్న 'మారుతి సుజుకి' ఎలక్ట్రిక్ వాహన విభాగంలోకి అడుగుపెట్టడానికి సన్నద్ధమైంది. కంపెనీ టయోటాతో కలిసి 'ఈవీఎక్స్' పేరుతో ఎలక్ట్రిక్ కారును లాంచ్...

**వాహన అమ్మకాలు అంతంతే..!**

ముంబై: పేరుకుపోయిన వాహన నిల్వలను కరిగించే చర్యల్లో భాగంగా డీలర్లకు పంపిణీ తగ్గించడంతో మారుతీ సుజుకీ, హ్యుందాయ్ మోటార్స్ అక్టోబర్ అమ్మకాలు అంతంత మాత్రంగానే నమోదయ్యాయి. మారుతీ సుజుకీ ప్యాసింజర్ వాహన...

**సరికొత్త ధోని ఎడిషన్..**
**కేవలం 100 మందికి మాత్రమే**

భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన సిట్రోయెన్ కంపెనీ ఇటీవల 'సీ3 ఎయిర్‌క్రాస్ ధోనీ ఎడిషన్' లాంచ్ చేసింది. ఈ స్పెషల్ ఎడిషన్ ప్రారంభ ధర రూ.11.82 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఇది 5 సీటర్, 7 సీటర్ కాన్ఫిగరేషన్‌లల...

**పండక్కి 13 స్పెషల్ ఎడిషన్స్..**
**మార్కెట్లో కొత్త కార్ల జోరు**

ఈ పండుగ సీజన్‌లో ఎక్కువ మంది కొనుగోలుదారులను ఆకర్షించే ప్రయత్నంలో కార్ల తయారీ సంస్థలు స్పెషల్ ఎడిషన్స్ లాంచ్ చేశాయి. ఈ జాబితాలో మారుతీ సుజుకి, టయోటా, మహీంద్రా, జీప్, రెనాల్ట్ మొదలైన కంపెనీలు ఉన్నాయి. ...

**రూ.24.99 లక్షల**
**అమెరికన్ బ్రాండ్ కారు: భారత్‌లో లాంచ్**

జీప్ కంపెనీ భారతదేశంలో తన మెరిడియన్ ఫేస్‌లిఫ్ట్‌ను రూ. 24.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో లాంచ్ చేసింది. ఇది దాని మునుపటి మోడల్ మాదిరిగా కాకుండా అప్డేటెడ్ కాస్మొటిక్ డిజైన్ కలిగి 5 సీటర్, 7 సీటర్...

# కస్టమర్లకు షాక్ ఇచ్చిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్..

భారతదేశంలోనే అతిపెద్ద ప్రైవేటు బ్యాంక్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ తన కస్టమర్లకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు ప్రస్తుతం ట్రెండ్‌గా మారిపోయాయి. కిరాణా దుకాణాలు, షాపింగ్ మాల్స్, క్యాబ్ సర్వీసులు, టిఫిన్ సెంటర్లు సహా ఎక్కడ చూసినా యూపీఐ చెల్లింపులే చేస్తున్నారు. నిజం చెప్పాలంటే నేటి సమాజంలో ఎవరూ డబ్బులు చేతిలో పట్టుకుని తిరగడం లేదంటే అతిశయోక్తి కాదు. కేవలం ఫోన్ ఉంటే చాలు. ఫోన్ పే, గూగుల్ పే, వాట్సాప్ వంటి యాప్స్ ద్వారా నగదు లావాదేవీలు చేసేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ చెల్లింపులు ఆగిపోతే ఇంకేమైనా ఉందా?. అలాంటి షాకింగ్ న్యూసే ఓ బ్యాంకింగ్ సంస్థ చెప్పింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రెండ్రోజులపాటు యూపీఐ సేవలు నిలిపివేస్తున్నట్లు చెప్పి కస్టమర్లకు షాక్ ఇచ్చింది.

**సేవలకు అంతరాయం..**

భారతదేశంలోనే అతిపెద్ద ప్రైవేటు బ్యాంక్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ తన కస్టమర్లకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. సేవలు నిలిపివేస్తున్నట్లు




ప్రకటించింది. సిస్టమ్ నిర్వహణ కారణంగా నవంబర్ నెలలో రెండ్రోజులపాటు సేవలు అందుబాటులో ఉండదని చేదు కబురు చెప్పింది. నవంబర్ 5 (మంగళవారం), నవంబర్ 23 (శనివారం) రోజుల్లో యూపీఐ సేవలకు అంతరాయం కలుగుతుందని, కస్టమర్లు సహకరించాలని యాజమాన్యం కోరింది. నవంబర్ 5న అర్ధరాత్రి 12:00 నుంచి 2:00 గంటల వరకూ యూపీఐ సేవలకు అంతరాయం కలుగుతుందని బ్యాంక్ అధికారులు తెలిపారు. అలాగే నవంబర్ 23న అర్ధరాత్రి 12:00 నుంచి 3 గంటల వరకూ సేవలు నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

**ఏఏ సేవలకు అంతరాయం అంటే..**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ సేవల విషయంలో కరెంట్, సేవింగ్స్ ఖాతాలు, రూపే క్రెడిట్ కార్డులకు సంబంధించిన లావాదేవీలకు అంతరాయం కలుగుతుంది. బ్యాంక్ హ్యాండిల్ ఉపయోగించే ఖాతాదారులందరూ మొబైల్ బ్యాంకింగ్ యాప్స్ ద్వారా చెల్లింపులు చేయలేరు. గూగుల్ పే, ఫోన్ పే, వాట్సాప్, పేటీఎం, శ్రీరామ్ ఫైనాన్స్, మొబిక్విక్, క్రెడిట్ పే వాడే వారి ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు పని చేయవని బ్యాంక్ యాజమాన్యం తెలిపింది.

అలాగే బ్యాంక్ ఖాతాల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్న వ్యాపారులకూ యూపీఐ సేవలు అందుబాటులో ఉండవని వెల్లడించారు.

**యూపీఐ లావాదేవీల పరిమితి..**

ఇదిలా ఉండగా.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత అక్టోబర్ నెలలో యూపీఐ లావాదేవీల పరిమితి పెంచింది. 123 పే లావాదేవీల పరిమితి రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచింది.లేని లైట్ ఆఫ్ లైన్

# వాటిని అంగీకరించక తప్పదు..

'పూరి మ్యూజింగ్స్' పేరుతో దర్శకుడు పూరి జగన్నాథ్ వివిధ అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్న సంగతి తెలిసిందే. కొంత విరామం అనంతరం తాజాగా 'వాబీ సాబీ' కాన్సెప్టు గురించి మాట్లాడారు. పూరి మ్యూజింగ్స్ పేరుతో పలు ఆసక్తికర విశేషాలు పంచుకునే దర్శకుడు పూరి జగన్నాథ్ కొంత విరామం అనంతరం సోమవారం కొత్త పాడ్‌కాస్ట్ విడుదల చేశారు. జపాన్ వాసులు ఫాలో అయ్యే 'వాబీ సాబీ' గురించి అందులో మాట్లాడారు. ఆ సంగతులు ఆయన మాటల్లోనే..



"జపాన్ సంస్కృతిలో పుట్టుకొచ్చిన పలు అందమైన భావనల్లో వాబీ సాబీ ఒకటి. అసంపూర్ణతలో అందాన్ని చూడడమనే బ్యూటిఫుల్ థియరీ అది. మన జీవితంలో ఎదురయ్యే అసంపూర్ణమైన వాటిని, అవాస్తవాలను అంగీకరించడం, వాటిలో అందాన్ని గుర్తించడం దాని ఉద్దేశం. అది బుద్ధిజం నుంచి వచ్చింది. వాబీ అంటే ప్రకృతి అందం. సాబీ అంటే కాలంతో కరిగిపోయే పాతదనపు అందం. ఈ రెండింటినీ మనం అంగీకరించక తప్పదు. అందమైన పువ్వు వాడిపోయి రాలిపోతుంది. మనం కూడా వృద్ధ్యాప్యంలో వంగిపోయి రాలిపోతాం. ఎందుకంటే జీవితం అసంపూర్ణం. మార్పులు జరుగుతూనే ఉంటాయి. వాటిని మనం అంగీకరించాలి. రాలిన ఆకుల్లో, 80 ఏళ్ల మీ అమ్మమ్మలో ఎంతో అందం ఉంది. పాత లాంతరు, కాశీలో కొన్న చెంబు, ఎప్పుడో బర్మా నుంచి తీసుకొచ్చిన పెట్టె, నువ్వు పుట్టక ముందు ప్రింట్ అయిన పుస్తకంలాంటి వాటిని చూస్తే అవి చాలా కథలు చెబుతాయి. వాటి వయసు, అనుభవం మనకు కనిపిస్తాయి. తెలియని అందాన్ని చూడొచ్చు"

"కాలం గడుస్తున్నకొద్దీ వస్తువులు, మనుషుల్లో ఎన్నో మార్పులు వస్తుంటాయి. ప్రతి మార్పులో మనం అందం చూడగలిగాం. జపాన్ వాళ్లు తమ జీవితంలో వాబి సాబిని భాగం చేసుకున్నారు. ఆ కాన్సెప్టుతోనే టీ కప్పు నుంచి ఫర్నిచర్ వరకూ అన్నీ తయారు చేస్తున్నారు. పెద్ద చెట్టును నరికి.. కొత్త హంగులు దిద్దకుండా దాన్నే డైనింగ్ టేబుల్‌లా తీర్చిదిద్దుతారు. కొమ్మకు పగుళ్లు ఉన్నా, రంధ్రం పడినా పట్టించుకోరు. పాత, కొత్తదనం కలిపి ఎన్నో రకాల వస్తువులు రూపొందిస్తున్నారు. మీ ఇంటినీ వాబి సాబి ఫర్నిచర్‌తో నింపేయండి. అది మీ సింప్లిసిటీకీ నిదర్శనం. ఈ పద్ధతిలో మీరు ఇల్లు కూడా నిర్మించుకుంటే అద్భుతం. ఎన్నేళ్లైనా మీ ఇల్లు మీకు బోర్ కొట్టదు. ఎంతో ప్రశాంతత లభిస్తుంది. మీ ఆలోచనా విధానం మారుతుంది. మీరు ఆర్కిటెక్ట్ అయితే మీ డిజైన్స్‌లో వాబి సాబిని భాగం చేయండి. ఫర్నిచర్, ఫ్యాబ్రిక్.. ఇలా అన్నింటినీ ఇన్‌పెర్‌ఫెక్షన్‌తో చేయండి. పర్‌ఫెక్ట్‌గా ఉండకూడదు. ఏదీ సంపూర్ణంగా లేదు అనేలా మీ డిజైన్ ఉండాలి" అని వివరించారు.

కొద్దిరోజుల్లో 'సిటాడెల్:హనీ బన్నీ'తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సన్నద్ధమవుతోంది అందాల తార సమంత. ఆమె, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ ఇది. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌ను రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్నారు. 'సిటాడెల్:హనీ బన్నీ'తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సన్నద్ధమవుతోంది అందాల తార సమంత. ఆమె, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్

# తిరుగులేని ఏజెంట్ హనీ

ఇది. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌ను రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ట్రైలర్, పోస్టర్లు సిరీస్‌పై అంచనాలను పెంచాయి. విడుదల సమయం దగ్గర పడుతున్న వేళ.. తాజాగా మరో కొత్త పోస్టర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది సిరీస్ బృందం. 'ధైర్యంలో..యాక్షన్‌లో తిరుగులేని ఏజెంట్ హనీ" అనే వ్యాఖ్యను జోడించింది. ఈ పోస్టర్‌లో తన కుమార్తెను రక్షించడం కోసం రంగంలోకి దిగిన స్పై ఏజెంట్‌గా కనిపిస్తూ సినీప్రియులను ఆకట్టుకుంటోంది సమంత. ఇందులో హనీ పాత్రలో కనిపించనుందామె. కేకే మేనన్, సిమ్రన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ వెబ్‌సిరీస్ ఈ నెల 7న విడుదల కానుంది.






# జై హనుమాన్'లో రానా..?

దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రస్తుతం పంచుకున్న ఓ ఫొటో సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది 'హను-మాన్'తో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఆ చిత్రానికి కొనసాగింపుగా 'జై హనుమాన్' రానున్న సంగతి తెలిసిందే. ఇటీవల దీపావళి సందర్భంగా ఇందులో సినీ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు.

కన్నడ స్టార్ హీరో రిషబ్‌శెట్టిహనుమంతుడి పాత్ర పోషిస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ ప్రకటనతో సినిమాపై అంచనాలు పెరిగాయి. తాజాగా మరో సర్‌ప్రైజ్ ఇచ్చారు ప్రశాంత్ వర్మ. నటుడు రానా, రిషబ్‌శెట్టితో కలిసి దిగిన ఫొటోను పంచుకున్నారు. అంతేకాదు, దానికి 'జై జై హనుమాన్' అని క్యాప్షన్ ఇస్తూ రిషబ్‌శెట్టి, రానా దగ్గుబాటి, ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌ను కోట్ చేశారు.

ఈ పోస్ట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. రిషబ్‌శెట్టి పేరు ప్రకటిస్తేనే 'జై హనుమాన్'పై అంచనాలు పెరిగిన వేళ ఇప్పుడు రానా పేరును కూడా ప్రస్తావించడంతో అవి మరింత పెరిగాయి. రానాలాంటి నటుడు ఈ ప్రాజెక్ట్‌లో భాగం అయ్యారంటే కచ్చితంగా ఏదో మలుపు తిప్పే పాత్రే అయి ఉంటుందని ఇండస్ట్రీ టాక్. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏంటి? దాన్ని నిలబెట్టుకోవడానికి ఏం చేశాడు? అన్న కథా నేపథ్యంతో 'జై హనుమాన్' రూపొందనుంది. మరి ఇందులో రానా నటిస్తున్నారా? లేదా? అన్న దానిపై స్పష్టత రావాలంటే వేచి చూడాల్సిందే.

'అనర్థం.. రుధిర మణి విచ్ఛిన్నంతో అసుర తాండవ మహాప్రళయం మొదలైంది. మరో మహా యుద్ధం పురుడు పోసుకోనుంది. ఈ విపత్తు నుంచి మానవాళిని కాపాడటానికి నీ రాక అనివార్యం హనుమా..' అంటూ విభీషణ పాత్రధారి సముద్రఖని చెబుతాడు. ఆ అసుర గణానికి నాయకత్వం వహించే పాత్ర చాలా కీలకం. హనుమంతుడి పాత్ర పోషిస్తున్న రిషబ్‌శెట్టిలాంటి నటుడికి దీటుగా నిలబడాలంటే ఆ స్థాయి దేహం, ఆహార్యం ఉండాలి. అలాంటి అతి కొద్దిమంది నటుల్లో రానా ఒకరు. 'బాహుబలి'లో ప్రభాస్‌కు దీటుగా భళ్లాలదేవుడి పాత్రలో రానాను ఎవరూ మర్చిపోలేరు. మరి 'జై హనుమాన్'లో ఆయన ప్రతినాయకుడిగా కనిపిస్తారా? లేక ఇంకే ఏమైనా సర్‌ప్రైజింగ్ క్యారెక్టరా? అన్నది తెలియాల్సి ఉంది.

# ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్

తన తాజా చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' గురించి నిఖిల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్ ఉంటుందన్నారు. 'స్వామిరారా', 'కేశవ' తర్వాత హీరో నిఖిల్ , డైరెక్టర్ సుధీర్ వర్మ కాంబినేషన్‌లో రూపొందిన సినిమా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' . నిఖిల్ సరసన రుక్మిణీ వసంత్, దివ్యాంశ కౌశిక్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం నవంబరు 8న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో నిఖిల్ మాట్లాడుతూ ఈ చిత్రంపై తనకు నమ్మకముందన్నారు.



తాజాగా ఈ చిత్రం ప్రీమియర్‌ను ప్రదర్శించగా మంచి స్పందన వచ్చిందని తెలిపారు. "స్వామిరారా'లో మిస్ అయిన ప్రేమికుడిని 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'లో చూస్తారు. ప్రేక్షకులు మరో ప్రపంచంలోకి వెళ్తారు. ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్ ఉంటుంది. క్లైమాక్స్‌లో ట్విస్ట్‌ను ఎవరూ ఊహించలేరు. ఈ కంటెంట్‌పై పూర్తి నమ్మకంతో ఈ మాటలు చెబుతున్నా" అని నిఖిల్ ధీమా వ్యక్తంచేశారు. 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'ను ఎప్పుడు తీశానో అని చాలామందికి సందేహం ఉందని నిఖిల్ అన్నారు. 'కార్తికేయ' సినిమా తర్వాత దీన్ని తెరకెక్కించాలని అనుకున్నట్లు చెప్పారు.. 'స్పై' కంటే ముందు రావాల్సిన సినిమా ఇదన్నారు. తాను ప్రస్తుతం చేస్తోన్న సినిమా మధ్యలో ఒక షెడ్యూల్ బ్రేక్ రావడంతో దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఇక ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. ఈ సినిమాలో మరో నాయికగా నభా నటేష్ కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

# నేను అవమానించలేదు..

తాజాగా తాను తెలుగువారిని ఉద్దేశించి చేసిన కామెంట్స్‌పై కస్తూరి క్లారిటీ ఇచ్చారు. తాను తెలుగు వారిని అవమానించలేదని నటి కస్తూరి స్పష్టం చేశారు. తమిళనాడులో ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అక్కడ స్థిరపడిన తెలుగు వారిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వైరలైన విషయం తెలిసిందే. ఆ కామెంట్స్‌పై విమర్శలు ఎదురుకావడంతో క్లారిటీ ఇస్తూ ఆమె పోస్ట్‌లు పెట్టారు. 'తెలుగు నా మెట్టినిల్లు. తెలుగు వారంతా నా కుటుంబం. ఇది తెలియనివారు నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు. తెలుగు వారు



ఎంతోమంది నాపై ప్రేమాభిమానాలు చూపిస్తున్నారు. తమిళ మీడియాలో నా కామెంట్స్‌ను వక్రీకరిస్తూ వస్తోన్న వార్తలను తెలుగు ప్రజలు నమ్మొద్దని కోరుతున్నా. డీఎంకే పార్టీ నా కామెంట్స్‌ను వక్రీకరిస్తోంది. ఇలా నాపై నెగెటివిటీ తీసుకొచ్చి నన్ను బెదిరించే ప్రయత్నం చేస్తోంది. నేను తెలుగు వారికి వ్యతిరేకంగా మాట్లాడానంటూ విష ప్రచారం చేస్తోంది' అని కస్తూరి తన పోస్ట్‌లలో పేర్కొన్నారు .

# 95 రోజులుగా మన్నత్ బయటే..

షారుక్ కోసం ఓ అభిమాని చేసిన పని వైరల్‌గా మారింది. బాద్‌షాను చూసేందుకు ఒక అభిమాని 95 రోజులు వేచి చూశాడు.అభిమాన హీరోలను కలుసుకోవడం కోసం ఫ్యాన్స్ ఎంతో ఆరాటపడుతుంటారు. వారిని కలిసే అవకాశం కోసం ఎదురుచూస్తుంటారు. బాలీవుడ్ అగ్ర హీరో షారుక్ ఖాన్‌ను కలవడం కోసం ఓ అభిమాని చేసిన పని ఇప్పుడు వైరల్‌గా మారింది. బాద్ షాను చూడడం కోసం ఏకంగా 95 రోజులు ఒక వ్యక్తి వేచి చూశాడు.



ముంబయిలో మన్నత్ (షారుక్ ఇల్లు)కు రోజూ వందల మంది అభిమానులు వస్తుంటారు. షారుక్ ఇంటి నుంచి బయటకు వెళ్లేప్పుడు చూడొచ్చని వారంతా అక్కడే నిల్చొని ఉంటుంటారు. అయితే ఝార□ండ్‌కు చెందిన ఓ అభిమాని షారుక్‌ను కలవాలని అనుకున్నారు. దీని కోసం ఏకంగా 95 రోజులు మన్నత్ ఎదుట నిల్చొని వేచిచూశాడు. తన ఉద్యోగం వదిలేసి ఆయన ఇంటి ఎదుటే ఉన్నారు. ఈ విషయం తెలిసిన షారుక్ అతడిని కలిసి ఫొటో దిగి.. కాసేపు మాట్లాడారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది చూసిన బాద్‌షా అభిమానులు కామెంట్స్ రూపంలో ప్రేమను తెలుపుతున్నారు. 'నువ్వు అదృష్టవంతుడివి' అని ఒకరు కామెంట్ చేయగా.. 'షారుక్‌కు తన అభిమానులంటే ఎప్పుడూ ప్రేమే'అని మరొకరు అన్నారు. ఇక షారుక్ తాజాగా 59వ పుట్టినరోజును చేసుకున్నారు. ఈ సందర్భంగా తాను తీసుకున్న కీలక నిర్ణయాన్ని తెలిపారు. తాను పొగ తాగడం మానేసినట్లు చెప్పారు. ఊపిరి పీల్చుకోవడంలో కాస్త కష్టంగా అనిపించినా.. తాను మంచి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం వరుస విజయాలతో జోరుమీదున్న షారుక్ కింగ్ చిత్రంలో నటిస్తున్నారు. సుజోయ్ ఘోష్ దర్శకత్వంలో ఇది రానుంది. ఈ సినిమాలో ఆయన కుమార్తె సుహానా కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనితో పాటు 'వార్ 2'లో ఓ కీలక పాత్రలో షారుక్ కీలకపాత్రలో కనిపించనున్నట్లు టాక్. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఇందులో షారుక్ 'పఠాన్' తరహా పాత్రలో మరోసారి సందడి చేయడానికి సన్నద్ధమయ్యారు. తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను కూడా ప్రారంభించినట్లు షారుక్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## అదే జరిగితే.. గంభీర్ 'పవర్స్'కు బీసీసీఐ కత్తెర వేసినట్లే!

పూర్తి అధికారాలతో గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతడు అడిగిన ప్రతిదానికి బీసీసీఐ ఆమోదం తెలిపింది. కానీ, ఫలితాలు అనుకున్నంత మేరకు రాకపోవడంతో అతడికి ఇబ్బందులు తెచ్చిపెట్టేలా ఉన్నాయి.



**టీ20** ప్రపంచకప్ తర్వాత భారత్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు స్వీకరించాడు. శ్రీలంకతో టీ20 సిరీస్‌ను టీమ్ఇండియా గెలిచింది. వన్డే సిరీస్‌ను మాత్రం కోల్పోయింది. ఆ తర్వాత బంగ్లాపై టెస్టు సిరీస్‌ను గెలుచుకుంది. కానీ, న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను 0-3 తేడాతో కోల్పోయిన భారత్ తొలిసారి వైట్‌వాష్‌కు గురైంది. గౌతమ్ గంభీర్‌పై భారీ అంచనాలు ఉండేవి. వన్డే ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ గదను సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో భారత్ ఉంది. ఇప్పుడు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు వెళ్లడమే కష్టంగా మారడం అభిమానులను ఆవేదనకు గురిచేస్తోంది. మాజీ కోచ్‌లు రవిశాస్త్రి, రాహుల్ ద్రవిడ్‌కు కూడా ఇవ్వని వెసులుబాటు ఇప్పటివరకు గంభీర్‌కు బీసీసీఐ మేనేజ్‌మెంట్ ఇచ్చింది. ఒకవేళ ఆసీస్ పర్యటనలోనూ ఓటమి ఎదురైతే అతడి 'పవర్స్'కు కత్తెర వేసే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్లు తెలుస్తోంది.

సాధారణంగా జట్టు సెలక్షన్ సమావేశాల్లో ప్రధాన కోచ్ పాల్గొనరు. కానీ, గంభీర్‌కు మాత్రం అవకాశం కల్పించడం జరిగింది. ద్రవిడ్, రవిశాస్త్రికి కూడా ఈ వెసులుబాటు ఇవ్వలేదు. కానీ, గంభీర్‌కు మాత్రం బీసీసీఐ మినహాయింపు ఇచ్చింది. ఆస్ట్రేలియా పర్యటన కోసం ఎంపిక చేసిన జట్టు విషయంలోనూ గంభీర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని.. ఒకవేళ ఆ టోర్నీలో విఫలమైతే మాత్రం అతడికి ఇబ్బందులు తప్పవని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. కివీస్‌తో టెస్టు సిరీస్‌లో సిరాజ్‌ను నైట్‌వాచ్‌మెన్‌గా పంపడం, సర్ఫరాజ్‌ఖాన్‌ను 8వ నంబర్‌లో ఆడించాలని అనుకోవడం ప్రతికూల ఫలితాలను అందించాయి. దీంతో గంభీర్ 'వ్యూహాత్మక' నిర్ణయాలపై ప్రశ్నలు తలెత్తాయి.

"గంభీర్‌కు చాలా మినహాయింపులు దక్కాయి. బీసీసీఐ నిబంధనల ప్రకారం జట్టు ఎంపికలో కోచ్‌కు ఎలాంటి పాత్ర ఉండదు. కానీ, ఆస్ట్రేలియా పర్యటన కోసం జరిగిన సమావేశంలో గంభీర్ కోసం ఆ రూల్ నుంచి వెసులుబాటు కల్పించింది. ప్రధాన కోచ్ తనకు అవసరమైన ఆటగాళ్లపై సూచనలు, సలహాలు ఇవ్వడానికి అనుమతిచ్చింది. అందులో హర్షిత్ రాణా, నితీశ్ రెడ్డిని తీసుకోవాలని బలంగా కోరినట్లు తెలుస్తోంది. బీసీసీఐ సెలక్షన్ కమిటీ కూడా దీనికి అంగీకరించింది. అయితే, ఈ సిరీస్‌ను గెలిచి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరకపోతే మాత్రం గంభీర్ తన అధికారాల్లో కోతను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యను భర్తీ చేస్తాడనే ఉద్దేశంతో తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డికి అవకాశం దక్కింది.




# ఐపీఎల్ 2025 మెగా వేలం.. వేదిక, డేట్లు ఇవేనా?

**మెగా వేలం నిర్వహణపై బీసీసీఐ ఏర్పాట్లను చురుగ్గానే చేస్తోంది. నవంబర్ నాలుగో వారంలో నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.**

**ఇండియన్** ప్రీమియర్ లీగ్ రిటెన్షన్ ఇప్పటికే ముగిసింది. ఫ్రాంచైజీలు గరిష్ఠంగా ఆరుగురిని రిటైన్ చేసుకున్నాయి. అలాంటి జట్లకు రైట్ టు మ్యాచ్ ఆప్షన్ ఉండదు. మిగిలిన జట్టు సభ్యులను మెగా వేలంలో కొనుగోలు చేయనున్నాయి. వచ్చే మూడేళ్ల కాలానికి ఆటగాళ్లను దక్కించుకుంటాయి. అయితే, ఈ మెగా వేలం ఎప్పుడు? ఎక్కడ? నిర్వహిస్తారనేది ఆసక్తికరంగా మారింది. దుబాయ్ వేదికగా క్రితం సారి వేలం పాట జరిగింది. ఈసారి మాత్రం సౌదీ అరేబియా రాజధాని రియాద్ వేదికగా నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆక్షన్‌ను నవంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించే ఛాన్స్ ఉందని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. అయితే, అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.




నవంబర్ 22 నుంచి భారత్ – ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ టెస్టు మధ్యలోనే ఐపీఎల్ వేలం నిర్వహిస్తారని తెలుస్తోంది. డిస్నీ హాట్‌స్టార్ వేదికగా ఆక్షన్‌ను ప్రత్యక్షప్రసారం కానుంది. ఆసీస్ టైమింగ్‌కు ఎలాంటి ఇబ్బంది రాకుండా... రియాద్‌లో మధ్యాహ్నం సమయంలో వేలం నిర్వహిస్తారని సమాచారం. ఈసారి ఐపీఎల్ మెగా వేలంపై ఆసక్తి పెరిగిపోవడానికి కారణం భారత స్టార్లు ఉండటమే. రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, సిరాజ్ తదితరులు తమ లక్‌ను పరీక్షించుకోనున్నారు. దూకుడు మీదున్న రిషభ్‌ను ఎవరు సొంతం చేసుకుంటారనే దానిపైనే అభిమానుల దృష్టి ఉంది. వేలంలో భారీ మొత్తం అతడే సొంతం చేసుకుంటాడనే అంచనాలు ఉన్నాయి. కనీసం రూ. 25 కోట్లు దక్కించుకుంటాడని భావిస్తున్నారు. పాక్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ ఓ అడుగు ముందుకేసి రూ. 50 కోట్లు అతడికే ఇవ్వాలని చెప్పడం గమనార్హం. కేఎల్ రాహుల్ కూడా రూ. 20 నుంచి రూ. 25 కోట్లు సొంతం చేసుకుంటాడని భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.

# చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా

**పాకిస్తాన్‌తో వన్డే సిరీస్‌ను ఆస్ట్రేలియా విజయంతో ఆరంభించింది. మెల్‌బోర్న్ వేదికగా సోమవారం జరిగిన తొలి మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో గెలిచింది. పాకిస్తాన్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేసినా.. ఆసీస్ గెలుపు కోసం కష్టపడాల్సి వచ్చింది.**



**పాక్** విధించిన స్వల్ప లక్ష్యాన్ని(204) ఛేదించే క్రమంలో 167 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన దశలో ప్యాట్ కమిన్స్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. ఓవర్ ఓవర్‌కు ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో ఆఖరి వరకు అజేయంగా జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇక ఈ గెలుపుతో ఆసీస్ చరిత్ర సృష్టించింది. వన్డే ఫార్మాట్లో పాకిస్తాన్‌తో ఆడిన తక్కువ మ్యాచ్‌లలోనే.. ఎక్కువ విజయాలు సాధించిన జట్టుగా నిలిచింది. ఓవరాల్‌గా ఇప్పటి వరకు పాక్‌తో 109 మ్యాచ్‌లు ఆడిన కంగారూ జట్టు 71 మ్యాచ్‌లలో జయభేరి మోగించింది. ఇక ఈ జాబితాలో వెస్టిండీస్ రెండోస్థానంలో ఉంది. ఆసీస్‌తో సమానంగా 71సార్లు పాక్‌పై గెలుపొందినప్పటికీ.. మ్యాచ్‌ల పరంగా ఆసీస్ కంటే వెనుకబడింది.

### రిజ్వాన్‌కు కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ఓటమి

కాగా మూడు వన్డే, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు పాకిస్తాన్ జట్టు ఆసీస్ పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా సోమవారం (నవంబరు 4) ఇరు జట్ల మధ్య తొలి వన్డే జరిగింది. పాక్ వన్డే, టీ20 జట్ల కెప్టెన్‌గా వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌కు ఇదే తొలి మ్యాచ్. ఇక మెల్‌బోర్న్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు తొలుత బౌలింగ్ చేసింది. మిచెల్ స్టార్క్ మూడు వికెట్లతో రాణించగా.. కమిన్స్ రెండు, ఆడం జంపా రెండు, లబుషేన్, సీన్ అబాట్ ఒక్కో వికెట్ తీశారు. ఈ క్రమంలో పాక్ 46.4 ఓవర్లలో కేవలం 203 పరుగులే చేసింది.

### నసీం షా బ్యాట్ ఝులిపించినా

పాక్ ఇన్నింగ్స్‌లో రిజ్వాన్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. టెయిలెండర్ నసీం షా 40 రన్స్‌తో రాణించాడు. ఇక లక్ష్య ఛేదనలో ఆరంభం నుంచే తడబడ్డ ఆతిథ్య ఆసీస్ కమిన్స్ ఆఖరి వరకు పట్టుదలగా నిలబడంతో 33.3 ఓవర్లలో పనిపూర్తి చేసింది. పాక్‌పై రెండు వికెట్ల తేడాతో గెలుపొందింది. స్టార్క్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఓపెనర్లు షఫీక్(12), సయీమ్ ఆయుబ్(1) సహా 19 బంతుల్లోనే 24 రన్స్ చేసిన షాహిన్ అఫ్రిదిని అవుట్ చేసి పాక్ బ్యాటింగ్ ఆర్డర్‌ను అతడు దెబ్బకొట్టాడు.

### ఆసీస్ వర్సెస్ పాక్ తొలి వన్డే - ప్లేయింగ్ ఎలెవన్

**ఆస్ట్రేలియా:** మాథ్యూ షార్ట్, జేక్ ఫ్రేజర్–మెగర్క్, స్టీవ్ స్మిత్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మార్నస్ లబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, ఆరోన్ హార్డీ, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

**పాకిస్తాన్:** అబ్దుల్లా షఫీక్, సయీమ్ అయూబ్, బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ (కెప్టెన్, వికెట్ కీపర్), కమ్రాన్ గులాం, ఆఘా సల్మాన్, ఇర్ఫాన్ ఖాన్, షాహిన్ అఫ్రిది, నసీం షా, హారిస్ రవూఫ్, మహ్మద్ హస్నైన్.

**పాకిస్తాన్‌పై వన్డేల్లో అత్యధిక విజయాలు సాధించిన జట్లు**

- ఆస్ట్రేలియా- 71 (109 మ్యాచ్‌లు)
- వెస్టిండీస్- 71 (137 మ్యాచ్‌లు)
- శ్రీలంక- 59 (157 మ్యాచ్‌లు)
- ఇంగ్లండ్- 57 (92 మ్యాచ్‌లు)
- ఇండియా- 57 (135 మ్యాచ్‌లు)

ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, జింబాబ్వేలకు భారత్ ఆతిథ్యం



# ఆ వైట్ బాల్ క్రికెట్ అప్రోచ్.. టెస్టులకు పనికిరాదు..: రోహిత్‌కు డీకే సూచన

**సొంతగడ్డపై** తొలిసారిగా టెస్టు సిరీస్‌ను 0-3 తేడాతో అవమానకర రీతిలో ఓడటంతో టీమ్ఇండియాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వేళ్లన్నీ సారథి రోహిత్ శర్మ వైపే చూపిస్తున్నాయి. ఈ సిరీస్‌లో పేలవమైన ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచాడు అతడు. గత కొంతకాలంగా టెస్టుల్లో ఫామ్ లేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ ఎక్కడ తప్పులు చేస్తున్నాడో అతడి సహచరుడు దినేశ్ కార్తిక్ వివరించాడు. పలు సలహాలూ ఇచ్చాడు. రోహిత్ టెస్టుల్లో గత 10 ఇన్నింగ్స్‌ల్లో చేసిన పరుగులు 133 మాత్రమే. దూకుడుగా ఆడేందుకు వెళ్లి వికెట్ సమర్పించుకుంటున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఆఖరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో పెద్ద షాట్ ఆడేందుకు ప్రయత్నించి పెవిలియన్ చేరాడు. దీనిపై డీకే స్పందిస్తూ.. ఇలాంటి అప్రోచ్ వైట్ బాల్ క్రికెట్‌లో ఆరంభంలో అతడికి గొప్ప ఫలితాలిచ్చిందేమో కానీ.. టెస్టుల్లో తన వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించాడు. ఆ కంఫర్ట్ జోన్ నుంచి రోహిత్ బయటకు రావాలని.. టెస్టుల్లో పెద్ద షాట్లు ఆడకుండా ఉండాలని కార్తిక్ పేర్కొన్నాడు. "టెస్టుల్లో ఇబ్బందుల్లో ఉన్నప్పుడు దూకుడుగా ఆడాలని రోహిత్ భావిస్తున్నాడని నేను అనుకుంటున్నా. వైట్ బాల్ క్రికెట్‌లో ఆడిన అప్రోచ్ టెస్టు క్రికెట్‌కు పనిచేయదు. కొద్దిగా ఒత్తిడికి గురికాగానే ప్రమాదకరమైన అటాకింగ్ షాట్‌కు ప్రయత్నిస్తున్నాడు" అని డీకే అన్నాడు. ఇక రోహిత్ తన టెక్నిక్‌ను నమ్ముకోవాలని.. భారీ షాట్లకు వెళ్లకుండా మరింత బ్యాలెన్స్‌డ్ అప్రోచ్‌తో ఆడాలని సూచించాడు. "రోహిత్ శర్మ ఓపెనర్‌గా తన బాధ్యతలను స్వీకరించినప్పుడు గతంలో ఏం చేశాడో ఇప్పుడు అలా చేయడం లేదు. అప్పుడు అతడు తన టెక్నిక్‌ను విశ్వసించేవాడు" అని డీకే తెలిపాడు.



### ఇక వారి కెరీర్‌కు ముగింపే..: ఆకాశ్ చోప్రా

ఇక స్వదేశంలో జరిగిన గత రెండు టెస్టు సిరీస్‌ల్లో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ పేలవ ప్రదర్శనలపై మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా మండిపడ్డారు. వారి కెరీర్ ముగింపునకు ఇదే నాంది అని పేర్కొన్నాడు. హోమ్ సిరీస్‌ల్లో గణాంకాలు వారిని ఆందోళనకు గురిచేయకపోతే.. వారు కళ్లకు గంతలు కట్టుకునైనా ఉండాలి లేదా అటు వైపు చూడకూడదనుకొనైనా ఉండాలి అని విమర్శించాడు.



# ఎదురులేని పుణెరి పల్టన్

## గుజరాత్ జెయింట్స్‌పై 49-30తో ఘన విజయం

డిఫెండింగ్ చాంపియన్ పుణెరి పల్టన్ టాప్ లేపింది. ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో ఐదో విజయం ఖాతాలో వేసుకున్న పుణెరి పల్టన్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం మరింత పదిలం చేసుకుంది. సోమవారం గచ్చిబౌలిలోని జీఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన పీకెఎల్ 11 లీగ్ దశ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌పై 49-30తో పుణెరి పల్టన్ ఏకపక్ష విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో కీలక ఆటగాళ్లు విశ్రాంతి తీసుకున్నప్పటికీ సమిష్టిగా మెరిసిన పుణెరి పల్టన్ 19 పాయింట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తు చేయటం విశేషం. పుణెరి పల్టన్ ఆటగాళ్లలో ఆకాశ్ షిండె (11 పాయింట్లు) సూపర్ టెన్‌తో మెరువగా.. పంకజ్ మోహితె (8 పాయింట్లు), మోహిత్ గోయత్ ( 5 పాయింట్లు), ఆమన్ ( 5 పాయింట్లు), గౌరవ్ ఖత్రి ( 5 పాయింట్లు) అదరగొట్టారు.

గుజరాత్ జెయింట్స్ తరఫున గుమన్ సింగ్ ( 13 పాయింట్లు) సూపర్ టెన్ ప్రదర్శనతో ఒంటరి పోరాటం చేశాడు. పుణెరి పల్టన్ ఏడు మ్యాచుల్లో ఐదో విజయం సాధించగా, గుజరాత్ జెయింట్స్ ఐదు మ్యాచుల్లో నాల్గో పరాజయం చవిచూసింది.

**పల్టన్ వన్‌సైడ్ షో :** వరుస విజయాల జోరుమీదున్న డిఫెండింగ్ చాంపియన్ పుణెరి పల్టన్.. గుజరాత్ జెయింట్స్‌పై పంజా విసిరింది. ప్రథమార్థంలోనే ఆ జట్టుపై ఏకంగా 21 పాయింట్ల భారీ ఆధిక్యం సాధించింది. ప్రథమార్థం తొలి ఐదు నిమిషాల్లో, చివరి ఐదు నిమిషాల ఆటలో గుజరాత్ జెయింట్స్‌ను ఆలౌట్ చేసిన పుణెరి పల్టన్ 30-9తో వన్‌సైడ్ షో చేసింది. కెప్టెన్ అస్లాం ఇనందార్ బరిలో లేకపోయినా.. ఆకాశ్ షిండే, పంకజ్ మోహితె, మోహిత్ గోయత్‌లు కూతలో కేక పెట్టించారు. పంకజ్ మోహితె, మోహిత్ గోయత్‌లు కండ్లుచెదిరే సూపర్ రెయిడ్లతో ఆకట్టుకున్నారు. డిఫెన్స్‌లో గౌరవ్ ఖత్రి, ఆమన్ ట్యాకిల్స్ జెయింట్స్‌ను మరింత ఒత్తిడిలోకి నెట్టాయి. తొలి పది నిమిషాల్లో 14-5తో ముందంజ వేసిన పుణెరి పల్టన్.. తర్వాతి పది నిమిషాల్లో రెట్టించిన ఉత్సాహంతో పాయింట్లు సాధించింది. గుజరాత్ జెయింట్స్ పూర్తిగా తేలిపోయింది. గుమన్ సింగ్ కూతలో మెరిసినా.. ఇతర ఆటగాళ్లు దారుణంగా నిరాశపరిచారు.

**గుజరాత్ పుంజుకున్నా.. పుణెరి అదే జోరు:** విరామం అనంతరం సైతం పుణెరి పల్టన్ జోరు తగ్గలేదు. గుజరాత్ జెయింట్స్ ఆట కాస్త మెరుగైనా.. పుణెరి పల్టన్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో రాణించలేదు. ద్వితీయార్థం తొలి పది నిమిషాల తర్వాత పుణెరి పల్టన్ 41-16తో 25 పాయింట్ల ఆధిక్యం దక్కించుకుంది. క్రమం తప్పకుండా పాయింట్లు సాధించిన గుజరాత్ జెయింట్స్ ఆఖరు ఐదు నిమిషాల ఆట మిగిలి ఉండగా పుణెరి పల్టన్‌ను ఆలౌట్ చేసింది.